



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 188 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 19 మార్చి 2025 పేజీలు : 12 వెల : 2/-


## గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు

### కాల్పుల విరమణకు అంగీకరించనందుకే ఈ దాడులు.. నెతన్యాహు వెల్లడి



**గాజా :** గాజాపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో 419 మంది మృతిచెందగా.. 660 మంది గాయాలపాలయ్యారు. వందల సంఖ్యలో భవనాలు నేలమట్టమయ్యాయి. మృతుల్లో హమాస్ ప్రధాని ఇసామ్ దాలిస్ సహా.. కీలక మంత్రులు, మిలటరీ/పోలీసు కమాండర్లు ఉన్నారు. ముందు నుంచి హమాసకు సహకరిస్తూ వస్తున్న 'ఇస్లామిక్ జిహాద్' సంస్థ కీలక నేత అబూ హమ్జా కూడా ఈ దాడుల్లో అంతమైనట్లు ఇజ్రాయెల్ వార్తాసంస్థ యెదిహెూత్ అహ్రోనోత్(వైనెట్) తెలిపింది. సౌదీ అరేబియా కు చెందిన ప్రముఖ వార్తా సంస్థ అల్-హదత్ కూడా హమాస్ ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల మరణాలను నిర్ధారించింది. అమెరికా, ఖతార్, ఈజిప్ట్ ప్రతిపాదించిన కాల్పుల విరమణ ఒప్పందానికి తాము అంగీకరించినా.. హమాస్ నుంచి స్పందన లేకపోవడంతో సోమవారం అర్ధరాత్రి నుంచి వైమానిక దాడులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

మిగతా 2

## బిల్ గేట్స్, బాబు మధ్య మరో భేటీ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, గేట్స్ ఫౌండేషన్ అధినేత బిల్ గేట్స్ తో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కానున్నారు. మంగళవారం ఢిల్లీ వెళ్లనున్న చంద్రబాబు బుధవారం బిల్ గేట్స్ తో సమావేశమవుతారు. ఈ ఇద్దరు ఇప్పటికే జనవరిలో ఓ సారి భేటీ అయిన విషయం తెలిసిందే.. ఏపీలో పెట్టుబడులతోపాటు గేట్స్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాల నిర్వహణకు బిల్ గేట్స్ తో చంద్రబాబు చర్చించనున్నారు. మంగళవారం సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్న సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ఇంట్లో ఓ వివాహ వేడుకకు హాజరుకానున్నారు. ఆ తర్వాత కేంద్ర మంత్రి అమిత్ షాతోనూ భేటీ కానున్నారని చెబుతున్నారు. రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీని ఆహ్వానించే అవకాశం ఉందని అంటున్నారు. ఇదే సమయంల పలువురు కేంద్ర మంత్రుల అపాయింట్‌మెంట్ కూడా అడిగినట్లు చెబుతున్నారు. రాష్ట్రంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించే అవకాశం ఉందంటున్నారు. ఇక 19వ తేదీన సీఎం చంద్రబాబు మైక్రోసాఫ్ట్ కో-ఫౌండర్ బిల్ గేట్స్ తో సమావేశ

మిగతా 2

## గేరు మార్చిన జగన్

### కోటరీకి బ్రేక్- నాన్న బాటలో



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం కోలుకుంటోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. తీసుకుంటోన్న నిర్ణయాలపై ఉద్యమాలకు సిద్ధపడుతోంది. అటు పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంపైనా దృష్టి సారించింది. కార్యకర్తలు, ప్రజలతో మమేకం కావడానికి ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తోన్నారు. ఈ దిశగా ఇప్పటికే ఓ కార్యాచరణ ప్రణాళికను సైతం రూపొందించుకున్నారాయన. బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పని చేస్తోన్న నాయకులు, కార్యకర్తలతో వాటిని భర్తీ చేయనున్నారు. కూటమి

## వాట్సాప్ ద్వారా 500 సేవలు



### జూన్ 30 నాటికి అందుబాటులోకి తెస్తాం

### ప్రపంచంలోనే మెరుగ్గా 'మనమిత్ర' సేవలు

### అసెంబ్లీలో వాట్సాప్ గవర్నెన్స్‌పై లోకేశ్

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రపంచంలోనే మెరుగ్గా నిర్వహిస్తామని, ఈ ఏడాది జూన్ 30నాటికి 500 రకాల ప్రభుత్వ సేవలను మన మిత్రలో వాట్సాప్ ద్వారా అందిస్తామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. మంగళవారం అసెంబ్లీలో వాట్సాప్ గవర్నెన్స్‌పై స్వల్పకాలిక చర్చ సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. 1983లో ఎన్టీఆర్ సీఎం అయిన వెంటనే పటేల్-పట్వారీ వ్యవస్థను రద్దు చేసి పరిపాలనను ప్రజల ముందుకు తీసుకెళ్లారని గుర్తు చేశారు. ప్రజల వద్దకు పాలన, ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకోవాలని చంద్రబాబు పదే పదే చెప్పేవారని తెలిపారు. పాదయాత్రలో ప్రజలను కలిసినప్పుడు ప్రభుత్వ కార్యాలయాల ముందు పడిగాపులు పడాల్సి వస్తోందని తన దృష్టికి తెచ్చారని లోకేశ్ వివరించారు. బటన్ నొక్కితే సినిమా టిక్కెట్లు, ఆహారం, నిత్యావసర వస్తువులు, ట్యాక్సీ వంటి అన్ని సేవలూ ఇంటికి వస్తున్నప్పుడు ప్రభుత్వ సేవలు ఎందుకు రావని ప్రజలు తనను ప్రశ్నించారని ఆయన చెప్పారు. ఆఫీసులకు వెళ్తే డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని, గంటల తరబడి వేచిఉండాల్సి వస్తుందని, అందుకే సామాన్య ప్రజలు అక్కడకు వెళ్లడానికి

మిగతా 2



## విజయసాయికి ఏపీ సీఐడీ రెండోసారి నోటీసులు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి ఏపీ సీఐడీ రెండోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 12న ఆయనను విచారించిన సీఐడీ, అవసరమైతే రెండోసారి విచారణకు రావాల్సివుంటుందని అప్పట్లోనే చెప్పింది. ఆ ప్రకారమే తాజాగా నోటీసులిచ్చింది. ఈ నెల 25న విచారణకు రావాల్సిందిగా అందులో పేర్కొంది. కాకినాడ సీపోర్టు వాటాల బదిలీపై విజయసాయిరెడ్డిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే ఈ కేసు తర్వాత వైసీపీ నుంచి బయటకు వచ్చిన ఆయన విచారణ అధికారులకు సహకరిస్తానని చెబుతూ వైసీపీ నేతలు స్కాములు చేశారంటూ వారి పేర్లు బయటపడుతున్నారు. దీంతో రెండో విడత విచారణలో ఆయన ఎవరి పేర్లు బయటపెడతారనే టెన్షన్ వైసీపీలో కనిపిస్తోందని చెబుతున్నారు. ప్రతిపక్ష వైసీపీకి విజయసాయి టెన్షన్ వదలడం లేదు. కాకినాడ సీపోర్టు వాటాల బదిలీలో కర్త, కర్మ, క్రియ అంతా

మిగతా 2

## విశాఖలో వైసీపీకి బిగ్ షాక్

### ఒకేసారి 9 మంది రాజీనామా!




**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో వైసీపీకి వరుస షాక్ లు తగులుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆ పార్టీని వీడుతున్న నేతల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా స్థానిక సంస్థల్లో వైసీపీ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ స్థాయి నేతలు సైతం రాజీనామా బాట పడుతున్నారు. రెండు రోజుల క్రితం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కావటి మనోహర్ నాయుడు రాజీనామా చేయగా, తాజాగా విశాఖ కార్పొరేషన్ కు చెందిన 9 కార్పొరేటర్లు టీడీపీ తీర్థం పుచ్చుకునేందుకు రాజధాని అమరావతికి చేరుకున్నారు. దీంతో విశాఖ నగర రాజకీయం వేడిక్కింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో రాజకీయ మారుతోంది. విశాఖ, విజయవాడ, తిరుపతి, కర్నూలు, ఒంగోలు, తిరుపతి ఇలా రాష్ట్రంలో దాదాపు 11 కార్పొరేషన్లు ఉండగా, ఒక్కచోట కూడా టీడీపీ అధికారంలో లేదు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతం విజయం సాధించి అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను వైసీపీయే చేజిక్కుంచుకుంది. అయితే రాష్ట్రంలో అధికారం చేతులు మారిన తర్వాత స్థానిక పాలనలోనూ మార్పు వస్తోంది. ఇటీవల నిర్వహించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మేయర్, డిప్యూటీ మేయర్ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. నెల్లూరు, ఏలూరు, తిరుపతి కార్పొరేషన్లలో డిప్యూటీ మేయర్లుగా టీడీపీ నేతలు పదవులు దక్కించుకున్నారు. ఏలూరులో వైసీపీ దాదాపు ఖాళీ అవ్వగా, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విశాఖ కార్పొరేషన్లలోనూ టీడీపీ బలం పెరిగింది. వైసీపీ నుంచి గెలిచిన కార్పొరేటర్లు టీడీపీ కూటమి గూటికి చేరుతుండటంతో వైసీపీ తరపున ఎన్నికైన

మిగతా 2

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా వాట్సాప్ పరిపాలన

### అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఐటి అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుర్తుకొస్తారని,ఇప్పుడు వాట్సాప్ గవర్నెన్స్ అంటే మంత్రి నారా లోకేష్ గుర్తుకు వస్తున్నారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటి నుంచి ఏఐకి మారడం గొప్ప విషయమని కొనియాడారు. వాట్సాప్ పరిపాలన ద్వారా

మిగతా 2

## మినిస్టర్ విజయశాంతి ?



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** రాములమ్మగా తెలంగాణా రాజకీయాల్లో గుర్తింపు పొందిన ఫైర్ బ్రాండ్ లేడీ బాస్ విజయశాంతి పెద్దల సభలో మెంబర్ అయిపోయాఉర్. ఎమ్మెల్సీగా ఆమె తాజా ఎన్నికల్లో నెగ్గారు. ఆరేళ్ళ పాటు ఆమె ఈ పదవిలో ఉంటారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పుడు ఆమె పేరు లేదు. ఆ తర్వాత కూడా మీడియాలో ఎక్కడా ఆమె రేసులో ఉన్నట్లుగా కూడా ఎవరికీ తెలియదు. సడెన్ గా ఆమె చివరి నిముషంలో ఎమ్మెల్సీ పోస్టును అందుకున్నారు. దాని వెనక ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల ఆశీర్వాదం ఉందని అంటున్నారు. తెలంగాణ రాజకీయాల్లో ఇంచార్జిగా వచ్చిన మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీని పూర్తిగా

మిగతా 2

## జగనన్న పెట్టిన పేరు తీసేస్తారా ?

### చంద్రబాబుపై షర్మిల ఫైర్..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం తాజాగా వైఎస్సార్ పేరుపై ఫోకస్ పెట్టింది. వైఎస్సార్ పేరుతో గతంలో ఉన్న స్థానిక సంస్థలు, జిల్లాల పేర్లలో మార్పులు చేసింది. దీనిపై పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల ఫైర్ అయ్యారు. అదే సమయంలో గత వైసీపీ ప్రభుత్వంలో తన అన్న వైఎస్ జగన్ చేసిన ఓ మార్పును కూడా కూటమి సర్కార్ సవరించడంపై షర్మిల విమర్శలు ఎక్కుపెట్టారు. చంద్రబాబు

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## ఎండమావి

భారతీయ యువత కలలసౌధంగా ఊహించుకున్న అమెరికా ఓ ఎండమావిగా తయారైంది. అమెరికా ఫస్ట్ నినాదంతో రెండోసారి అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆ దేశ చరిత్రలోనే అతి పెద్ద బహిష్కరణల పర్వం మొదలైంది. అక్కడ తగిన పత్రాలు లేకుండా ఉన్న విదేశీయులలో 7.25 లక్షల మంది భారతీయులున్నారని, వారిలో 17,940 మందిని పంపేందుకు ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే చిన్నారులు, మహిళలుసహా వందలమంది అమానవీయ పరిస్థితుల్లో కాళ్లకు, చేతులకు సంకెళ్లతో ఇండియా చేరుకున్నారు. మన దేశం నుంచి అమెరికా వెళ్తున్న వారిలో అత్యధికులు అత్యున్నత నైపుణ్యం కలిగిన వారు. హెచ్1 బి వీసా కలిగిన వారిలో 2000 సంవత్సరం నాటికి 57 శాతం గ్రాడ్యుయేట్లు ఉంటే 2021 నాటికి 34 శాతానికి తగ్గింది. అదే సమయంలో పోస్టుగ్రాడ్యుయేట్ల సంఖ్య 31 శాతం నుంచి 57 శాతానికి పెరిగింది. గూగుల్, మైక్రోసాఫ్ట్ సిఇఒలు సుందర్ పిచాయ్, సత్యా నాదెళ్ల లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ఎందరో భారతీయ యువత తమ కలలను నెరవేర్చుకునేందుకు అమెరికా ఇతర పశ్చిమ దేశాలకు వెళ్లాలనుకుంటున్నారు. వారిలో అత్యధికులు మధ్యతరగతి వారే. మన దేశంలోనే తగిన అవకాశాలున్నాయనే భరోసా ఇవ్వడంలో మన పాలకులు వైఫల్యమవుతూనే ఉన్నారు. అందువల్లే ప్రధాని నరేంద్రమోడీ సొంత రాష్ట్రం, ఆర్థికంగా ఎదిగిన గుజరాత్ నుంచి, భారతదేశ ఆహారపు గిన్నెగా ప్రసిద్ధి చెందిన పంజాబ్ నుంచి వచ్చిన వారు సైతం ట్రంప్ అమానవీయ 'సత్కారాన్ని' పొందాల్సి వచ్చింది. తమ దేశంలోకి తగిన పత్రాలు లేకుండా ప్రవేశించిన వారిని వెనక్కి పంపే హక్కు ఆయా దేశాలకు ఉంటుంది. యుద్ధ నేరస్తులను సైతం చేతికి బేడీలు వేసి పంపకూడదని ఐరాస నిబంధనలు చెబుతున్నాయి. వాటన్నింటిని కాలరాసి, యుద్ధ నేరస్తుల్లా సైనిక విమానాల్లో పంపడంపై కొలంబియా, మెక్సికో లాంటి చిన్నదేశాలు సైతం ప్రశ్నించి, నిలదీసినా౫౨% ట్రంప్‌తో సమావేశంలో నోరుమెదిపేందుకు 56 ఇంచ్‌ల ఛాతీ ఉన్న ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న మన దేశానికి ప్రధాని సాహసించలేదు. మతం పేరుతోనూ, జాతి పేరుతోనూ గంభీరోపన్యాసాలిచ్చే, రెచ్చగొట్టే సంఘీయుల గొంతూ పెగల్లేదు. వృత్తి నిపుణులకిచ్చే హెచ్1 బి వీసాలు, విద్యార్థుల వీసాలను సైతం కుదించడంతో నష్టపోయే వారిలో అత్యధికులు భారతీయ యువతే. పాలస్తీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం గొంతు విప్పినందుకు తప్పుడు ఆరోపణలతో 120 వీసా రద్దు చేసి, ఇమ్మిగ్రేషనల్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఇ) అధికారులు అపార్ట్‌మెంట్‌కు పదేపదే వెళ్లడం, అంతకుముందే అదే వర్సిటీ విద్యార్థి మహ్మద్ ఖలీల్ అదృశ్యం కావడంతో భయపడి భారతీయ పిహెచ్‌డి విద్యార్థిని, కొలంబియా వర్సిటీలో టీచింగ్ అసిస్టెంట్ రంజన్ శ్రీనివాసన్ కెనడా పారిపోయారు. తప్పు చేసినందుకు కాదని, వాక్ స్వాతంత్ర్యాన్ని వినియోగించుకున్నందుకు తన భవిష్యత్‌ను అమెరికా తలకిందులు చేసిందన్న ఆమెకు భరోసా ఇచ్చే సత్తా మన పాలకులకుందా? మన దేశంలో పరిస్థితి చూస్తే నిరుద్యోగ మహమ్మారి రోజురోజుకూ విజృంభిస్తోంది. నయా ఉదారవాద విధానాలతో నానాటికీ ప్రభుత్వ కొలువులు కనుమరుగవుతున్నాయి. గౌరవ ప్రదమైన ఉద్యోగం, స్థిరత్వం, ఆర్థిక భద్రత కోసం తాపత్రయపడుతున్న మధ్యతరగతి అమెరికా లాంటి దేశాల వైపు చూస్తోంది. బైడెన్ హయాంలో కూడా గత ఏడాది 1100 మంది భారతీయులను తగిన పత్రాలు లేవంటూ వెనక్కిపంపడంతోపాటు లక్షా 70 వేల మందిని నిర్బంధించింది. కానీ, యుద్ధ నేరస్తుల్లా వ్యవహరించలేదు. ఇక దశాబ్దాల క్రితం వెళ్లి అక్కడున్న వారు సైతం ట్రంప్, ఆయన మంత్రుల ప్రకటనలతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## వాట్సాప్ ద్వారా 500 సేవలు

ఇష్టపడటం లేదని అన్నారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాలలో ఎక్కువ ఎంపీటీసీలు టీడీపీ-జనసేన గెలుచుకున్నా... ఎంపీపీగా బీసీ మహిళకు రిజర్వేషన్ వస్తే ఆనాటి ఎమ్మెల్యే ఆమెకు కులధృవీకరణ పత్రం అందకుండా అడ్డుపడి, పదవికి దూరం చేసిన విషయాన్ని లోకేశ్ ప్రస్తావించారు. వ్యవస్థలో మార్పు తీసుకురావాలని ఆ రోజే తాను సంకల్పించానన్నారు. అప్పటి నుంచే తనలో వాట్సాప్ గవర్నెన్స్ ఆలోచన మొదలైందన్నారు.

**మనమిత్రతో కీలక సంస్కరణలకు నాంది :** విజిబుల్ గవర్నెన్స్-ఇన్విజబుల్ గవర్నెన్స్ నినాదం ద్వారా ప్రజల దైనందిన జీవితంలో అధికారులు, రాజకీయ నాయకుల అవసరం ఉండకూడదన్నదే తన లక్ష్యమని లోకేశ్ చెప్పారు. బేసిక్ సర్వీసెస్, వివిధ రకాల సర్టిఫికెట్ల జారీలో అధికారుల పాత్ర లేకుండా చేయాలనే ఆలోచన చేశానని, అందరి ఫోనుల్లో ఉన్న వాట్సాప్ ద్వారా మనమిత్ర పేరుతో ప్రజల చేతిలోకి పాలన తెచ్చే లక్ష్యంతో సేవలు ప్రారంభించామని మంత్రి చెప్పారు. పౌరసేవలకు గేమ్ ఛేంజర్‌గా మన మిత్ర పేరుతో సేవలకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం 200 సేవలను మనమిత్ర ద్వారా అందిస్తున్నామని, సీఎం చంద్రబాబు సూచన మేరకు టీటీడీ అధికారులతో చర్చించి 30 రోజుల్లో టీటీడీకి సంబంధించి అన్నీ సర్వీసులను మనమిత్ర ప్లాట్‌ఫాంపైకి తీసుకురాబోతున్నామని లోకేశ్ తెలిపారు. ఈ నెలాఖరుకు 300 రకాల ప్రభుత్వ సేవలు వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. జూన్ 30 నాటికి 500 సర్వీసులు మనమిత్ర ద్వారా అందుబాటులోకి తెస్తామని మంత్రి లోకేశ్ చెప్పారు. నూతన విధానంలో వివిధ రకాల సర్టిఫికేట్లు ట్యాంపరింగ్‌కు ఆస్కారం లేకుండా క్యూఆర్‌కోడ్ అనేబుల్ సర్టిఫికేట్లు అందజేస్తామని లోకేశ్ తెలిపారు. త్వరలో విద్యార్థుల పరీక్షల ఫలితాలు కూడా వాట్సాప్ ద్వారానే వారి ఫోన్లకు పంపిస్తామన్నారు.

**మీసేవ కేంద్రాల ద్వారా సమాంతర సేవలు :** పాదయాత్ర సమయంలో తనను మీసేవ ఆపరేటర్లు కలిశారని, గత ప్రభుత్వం మీసేవ కేంద్రాల సేవలను కుదించిన విషయాన్ని తన దృష్టికి తెచ్చారని లోకేశ్ వివరించారు. ప్రస్తుతం మీసేవ కేంద్రాలు కూడా ఐటీ పరిధిలోకి వచ్చాయని, మీసేవలను కూడా అందుబాటులోకి తెస్తామని ఆపరేటర్లకు హామీ ఇస్తున్నామని మంత్రి చెప్పారు. సమాంతరంగా సచివాలయాలు, వాట్సాప్, మీసేవల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందిస్తామన్నారు. వందరోజుల్లో మనమిత్ర 2.0 ఏఐ ద్వారా వాయిస్ ఎనేబుల్ విధానం అందుబాటులోకి తెస్తామన్నారు.

**ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు పాటించాలి: లోకేశ్**

ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు విధిగా నిబంధనలు పాటించాలని విద్యాశాఖ మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. పాఠశాలలు, కళాశాలల్లో వ్యాయామ విదా బోధన (ఫిజికల్ ఎడ్యుకేషన్) ముఖ్యమని అన్నారు. మంగళవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో టెక్నో, డిజిటల్ స్కూల్స్‌కు అపార్ట్‌మెంట్ స్కూల్ కాన్సెప్ట్ ఉందా? అని అడిగారు. ప్రయివేటు స్కూల్స్ ప్రమాణాలు పాటించడం లేదని, నియమ నిబంధనలు పాటించడంలేదని, ఆటస్థలాలు ఉండడం లేదని, వీటిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై మంత్రి లకేశ్ బదులిస్తూ పాఠశాల విద్యలో మార్పులు చేయాలంటే జీవో88లో మార్పులు చేయాల్సి ఉందన్నారు. ఇకపై అనుమతుల జారీని ఆన్‌లైన్ చేద్దామని చెప్పారు.

**చేనేతలకు అండగా ఉంటాం :** చేనేతలకు ఉచిత విద్యుత్ హామీని అమల్లోకి తెస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేయడంపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లు 'ఎక్స్' వేదికగా వేర్వేరు ప్రకటనల ద్వారా తమ ఆనందాన్ని పంచుకున్నారు. తమ ప్రభుత్వం చేనేతలకు అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 'చేనేత కార్మికుల ఇళ్లకు విద్యుత్‌ను ఉచితంగా ఇచ్చేందుకు మంత్రిమండలి నిర్ణయించింది. దీని వల్ల 93 వేల మంది నేతన్నల కుటుంబాలకు, 10,534 మరమగ్గాలకు ప్రయోజనం చేకూరుతుంది' అని చంద్రబాబు పేర్కొన్నారు. అలాగే వారికి జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. 'ఒక హామీ నెరవేర్చితే ఏదో నా బాధ్యత తీరిపోయినట్లు కాదు.. భారం దించుకున్నట్లు కాదు. లక్షలాది బతుకులకు అది వెలుగు దారి కావాలనే నా ఆశయం నెరవేరుతుందనే ఆనందం ఇది' అంటూ లోకేశ్ ఉద్వేగంగా స్పందించారు.

## గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు

ఎక్స్‌లో పోస్టు చేశారు. పౌరులు తూర్పు గాజాను ఖాళీ చేయాలని ఆదేశించారు. ఇజ్రాయెల్ తమకు ముందుగానే సమాచారమిచ్చింద ని, ట్రంప్ ఓకే చెప్పాకే దాడులను ప్రారంభించిందని వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించాయి. గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ కూడా ఇజ్రాయెల్ దాడుల్లో 419 మంది మృతిచెందినట్లు నిర్ధారించింది. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నట్లు తెలిపింది. గాజాలోని ఖాన్‌యూనిసతోపాటు.. రఫా, ఉత్తరగాజా, సెంట్రల్ గాజా సిటీలనే లక్ష్యంగా చేసుకుని సుమారు 200 విమానాలు దాడులకు పాల్పడ్డట్లు వివరించింది.

**దాడుల్లో మృతి చెందిన ఇతర నేతలు :** బహ్జత్ అబూ సుల్తాన్: ఈయన హమాస్ లెఫ్టినెంట్ జనరల్. ఇజ్రాయెల్‌పై దాడుల్లో కీలకంగా వ్యవహరించారు. అహ్మద్ ఒమర్ అల్-హట్టా: హమాస్ న్యాయశాఖ మంత్రిగా పనిచేస్తూ.. ఇస్లామిక్ చట్టాల అమలులో కీలక పాత్ర పోషించారు. గాజా అంతర్గత వ్యవహారాల ఇన్‌చార్జిగా కూడా కొనసాగారు. 2021 వరకు గాజాలోని 'రబాత్ పోలీసు శిక్షణ కళాశాల'కు డీన్‌గా పనిచేశారు. మహమ్మద్ అబూ వత్ఫా: హమాస్ పోలీసు, భద్రత విభాగాల అధిపతిగా.. అంతర్గత వ్యవహారాల డీజీగా సేవలందించారు. సెంట్రల్ గాజాలోని ఈయన ఇంటిపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో.. వత్ఫా కుటుంబమంతా చనిపోయింది. యాసిర్ హర్బ్: ఈయన హమాస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు. ఇజ్రాయెల్ తాజా దాడుల్లో ఈయన ఐదుగురు కుమారులు కూడా మరణించారని ఖతార్ వార్తాపత్రిక అల్-అరబీ అల్-జదీద్ వెల్లడించింది. అబూ ఒబేదా మహమ్మద్ అల్-జమాసీ: ఈయన హమాసలో మానవహక్కులను పర్యవేక్షించేవారు. పొలిట్‌బ్యూరో సభ్యుడు కూడా. దక్షిణ గాజాకు ప్రభుత్వాధినేతగా పనిచేశారు.

## బిల్ గేట్స్, బాబు మధ్య మరో భేటీ

మవుతారు. దావోస్ లో ఈ ఇద్దరి మధ్య జరిగిన చర్చలకు కొనసాగింపుగా ఢిల్లీలో ఈ భేటీ జరుగుతోందని చెబుతున్నారు. గేట్స్ ఫౌండేషన్ ద్వారా ఏపీలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో సహకారం ఇవ్వాల్సిందిగా సీఎం చంద్రబాబు దావోస్ లో బిల్ గేట్స్ ను కోరారు. దీనిపై తన టీమ్ తో చర్చించి చెబుతానని అప్పట్లో బిల్ గేట్స్ హామీ ఇచ్చారు. దీంతో తాజా భేటీలో ఈ విషయమై ఓ అవగాహన కుదిరే అవకాశం ఉందంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, బిల్ గేట్స్ మధ్య సుమారు మూడు దశాబ్దాల అనుబంధం ఉంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు తొలిసారి 1999లో బిల్ గేట్స్ తో భేటీ అయ్యారు. అప్పట్లో హైటెక్ సిటీలో మైక్రోసాఫ్ట్ కంపెనీని స్థాపించాలని కోరారు. తొలుత చంద్రబాబుతో సమావేశానికే ఇష్టపడని బిల్ గేట్స్ ఓ 10 నిమిషాలు సమయమిచ్చారు. ఆ తొలి భేటీలో చంద్రబాబు విజనరీ బిల్ గేట్స్ ను ఆకట్టుకోవడంతో హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ స్థాపనకు అంగీకరించారు. అలా దాదాపు మూడు దశాబ్దాలుగా చంద్రబాబు, బిల్ గేట్స్ మధ్య సంబంధాలు కొనసాగుతున్నాయి. ఇటీవల దావోస్ లో కలిసిన చంద్రబాబుకు తాను రచించిన 'సోర్స్ కోడ్' అనే పుస్తకాన్ని అందజేశారు.

## జగనన్న పెట్టిన పేరు తీసేస్తారా ?

తీరు చూస్తుంటే అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లుందని షర్మిల తెలిపారు. అనాడు జగన్ చేసిన తప్పే నేడు చంద్రబాబు చేస్తున్నారని షర్మిల ఫైర్ అయ్యారు. అధికారంలో ఉండగా స్వర్గీయ ఎన్టీఆర్ పేరు మార్చి వైసీపీ ప్రభుత్వం అభిమానుల మనోభావాలు దెబ్బతినేలా చేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మహానేత వైఎస్సార్ పేరు చెరిపి ప్రతీకారం తీర్చుకుంటుందన్నారు. కోట్లాది మంది తెలుగు ప్రజల హృదయాలను ఇది గాయపరిచిందన్నారు. వైఎస్సార్ జిల్లాను తిరిగి వైఎస్సార్ కడప జిల్లా పేరుతో సవరించడంలో అభ్యంతరం లేకపోయినా.. కృష్ణా జిల్లా తాడిగడప మున్సిపాలిటీకి వైఎస్సార్ పేరును తీసేయడాన్ని (గతంలో ఈ పేరు జగన్ సర్కార్ పెట్టింది) ఖండిస్తున్నట్లు షర్మిల తెలిపారు. వైఎస్సార్ అంటే ఎందుకింత కక్ష అని చంద్రబాబు ప్రభుత్వాన్ని షర్మిల ప్రశ్నించారు. వైఎస్సార్ జిల్లాలో తిరిగి కడప పేరు చేర్చినప్పుడు ...విజయవాడ కేంద్రంగా ఉన్న ఎన్టీఆర్ జిల్లాకు ఎన్టీఆర్ విజయవాడ అనో లేక..పాత కృష్ణ జిల్లాకు ఎన్టీఆర్ కృష్ణా జిల్లాగా పేరు ఎందుకు మార్చలేదు అని ప్రశ్నించారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అని, దేశంలోనే సంక్షేమ పథకాలకు ఆద్యుడని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నేతని తెలిపారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, జలయజ్ఞం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు లాంటి ప్రజాకర్షక పథకాలకు రూపశిల్పి మహానేత వైఎస్సార్ అన్నారు. తెలుగు వారు తమ గుండెల్లో గుడి కట్టుకొని, ఇంట్లో దేవుడి ఫోటోల పక్కన వైఎస్సార్ ఫోటో పెట్టుకొని...పూజిస్తున్న గొప్ప నేతకు రాజకీయాలు ఆపాదించడం సరైంది కాదన్నారు. ఇది ఆయనకు ఇచ్చే గౌరవం అంతకన్నా కాదన్నారు. వైఎస్సార్ అనే పేరు ప్రజల ఆస్తి అని, ఆయన ఏ ఒక్కరి సొత్తు కాదని తెలిపారు. వైఎస్సార్ తెలుగు వారి సొత్తు అని గుర్తుచేశారు.

## రెండోసారి నోటీసులు

రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి అంటూ ఈ నెల 12న బాంబు పేల్చిన విజయసాయి, అదే సమయంలో లిక్కర్ స్కాంలో సూత్రధారి, పాత్రధారి అంటూ మాజీ ఐటీ సలహాదారు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేరు చెప్పారు. ఈ ఇద్దరు వైసీపీ అధిష్టానంతో నేరుగా సంబంధాలు కలిగిన వారే కావడంతో పార్టీలో పెను దుమారమే చెలరేగింది. లిక్కర్ స్కాంలో తనకు తెలిసినందంతా చెప్పేస్తానని విజయసాయి గతంలో చెప్పడం వైసీపీలో టెన్షన్ పుట్టిస్తోంది. ఇప్పటికే లిక్కర్ స్కాంపై ప్రభుత్వం సిట్ వేసింది. వైసీపీలోని ముఖ్యమైన నేతలకు వ్యతిరేకంగా పక్కా ఆధారాలు సేకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే రాజంపేట వైసీపీ ఎంపీ పి.మిథున్ రెడ్డి హైకోర్టులో ముందస్తు బెయిల్ కు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ ఆరోపణలకు విజయసాయి వాంగ్మూలం సాక్ష్యంగా వినియోగించుకుంటారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పిన విజయసాయిరెడ్డి.. వైసీపీలో తనకు అన్యాయం జరిగిందని భావిస్తున్నారు. ప్రధానంగా మాజీ సీఎం జగన్ చుట్టూచేరిన కోటరీ వల్ల అధినేతకు తనకు మధ్య గ్యాప్ వచ్చిందని భావిస్తున్నారు. ఇప్పుడు పార్టీ నుంచి బయటకు వచ్చినందున తనను అవమానించిన వారిపై ప్రతీకారం తీర్చుకునేలా ఆయన అడుగులు వేస్తున్నారని వైసీపీ నేతలు అనుమానిస్తున్నారు. అందుకే వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి పేరుతోపాటు లిక్కర్ స్కాంలో రాజ్ కసిరెడ్డి పేరు బయటపెట్టినట్లు సందేహిస్తున్నారు. తొలి విడత విచారణలోనే పూస గుచ్చినట్లు చెప్పిన విజయసాయిరెడ్డి.. ఇంకా మిగిలే వుందని అప్పట్లోనే హెచ్చరించారు. అన్నట్లుగానే రెండో విడత విచారణలో మరికొందరి పేర్లు, పాత్రపై సమాచారమిస్తారా? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా విజయసాయిరెడ్డి ఎవరి పేర్లు బయటపెడతారు? ఆయనకు పార్టీలో వ్యతరేకంగా పనిచేసిన వారిని కేసుల్లో ఇరికించేలా సీఐడీకి వాంగ్మూలమిస్తారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మాజీ సీఎం జగన్ కోటరీపై విమర్శలు చేస్తున్న విజయసాయి గత ప్రభుత్వంలో చోటుచేసుకున్నాయని చెబుతున్న కుంభకోణాలకు వారే కారణమనే సమాచారం ఏమైనా ఇస్తారా? అనేది ఆసక్తి రేపుతోంది. వాస్తవానికి పోలీసు విచారణ అంటే ఎవరైనా నిందితులు టెన్షన్ పడాల్సివుంటుంది.

## విశాఖలో వైసీపీకి బిగ్ షాక్

మేయర్లు పదవులను వీడాల్సివస్తోంది. గుంటూరులో జరిగిన స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడంతో మేయర్ తన పదవికి రాజీనామా చేశారు. అదేవిధంగా తాజాగా విశాఖలో 9 మంది కార్పొరేటర్లు పసుపు కండువాలు కప్పుకోడానికి సిద్ధమవడంతో నేడో రేపో అక్కడి మేయర్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఉందంటున్నారు. విశాఖ మున్సిపల్ కార్పొరేషన్లో మొత్తం 98 డివిజన్లు ఉండగా, వైసీపీకి మెజార్టీ దక్కింది. అయితే ప్రస్తుతం వైసీపీ నుంచి వలసలు పెరిగిపోవడంతో టీడీపీ బలం పుంజుకుంది. గత కార్పొరేషన్ ఎన్నికల్లో విశాఖలో టీడీపీకి 29 డివిజన్లు దక్కాయి. ఎన్నికల అనంతరం 12 మంది టీడీపీ కండువా కప్పుకోగా, తాజాగా మరో 9 మంది పార్టీ మారనున్నారని అంటున్నారు. అదేవిధంగా జనసేనకు ముగ్గురు ఉండగా, ఎన్నికల అనంతరం ఆ పార్టీలో ఏడుగురు చేరారు. బీజేపీ నుంచి ఒకరు గెలవగా, ఎన్నిక తర్వాత మరొకరు గెలిచారు. దీంతో జీవీఎంసీలో కూటమి బలం 62కు చేరింది. దీంతో మేయర్ పై అవిశ్వాసం పెట్టేందుకు రంగం సిద్ధమవుతోంది. విశాఖలో గతంలో జరిగిన స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికల్లో కూడా మొత్తం 10 కౌన్సిల్లను టీడీపీ గెలుచుకోవడం గమనార్హం.

## గేరు మార్చిన జగన్

ప్రభుత్వ వైఫల్యాలను జనంలోకి తీసుకెళ్లే సామర్థ్యం ఉన్న వారిని ఆయా పదవుల్లో నియమించనున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ 6 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందనే విషయంపై ఆందోళనలు కొనసాగించేలా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకున్నారు. జనంపై మోపిన విద్యుత్ ఛార్జీల భారం, ధాన్యం సేకరణలో విఫలం కావడం, సేకరిస్తోన్న ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వకపోవడం వంటివి ఇందులో ఉన్నాయి. ఫీజురీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని విడుదల చేయకపోవడం వల్ల రాష్ట్రంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు, ఆరోగ్యశ్రీ పథకం సక్రమంగా అమలు కాకపోవడం వల్ల పేద కుటుంబాలు ఎదుర్కొంటోన్న సమస్యలపై ఇప్పటికే పోరాటం చేసిందా పార్టీ. దీన్ని మరింత ఉధృతం చేయబోతోంది. అదే సమయంలో- ప్రజలతో మమేకం కానున్నారు వైఎస్ జగన్. ప్రజా దర్బార్‌ను నిర్వహించనున్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్ జరుగనుంది. దీనికి అవసరమైన ఏర్పాట్లు చకచకా పూర్తవుతున్నాయి. జనం రద్దీని క్రమబద్ధీకరించడానికి బ్యారికేడ్లను కట్టారు. ప్రస్తుతం ఈ ప్రజా దర్బార్- ఆయన సొంత నియోజకవర్గం పులివెందులకు మాత్రమే పరిమితమైన విషయం తెలిసిందే.

## మినిస్టర్ విజయశాంతి ?

పరిశీలన చేస్తున్నారు. పార్టీకి జవజీవాలు ఇవ్వాలని కొత్త రక్తం ఎక్కించాలని చూస్తున్నారు. పార్టీలో బలమైన నేతలను సైలెంట్ గా ఉన్న వారిని ఆమె కదిలిస్తున్నారు అని అంటున్నారు. అంతే కాదు జనంలో గ్లామర్ ఉన్న వారిని ప్రజాదరణ ఉన్న వారిని ముందు పెడితే ప్రతిపక్షాల దాడిని బలంగా ఎదుర్కోగలమని ఆమె వ్యూహరచన చేస్తున్నారని అంటున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆమెను ఏరి కోరి తెలంగాణాను పంపించారు. ఆ వెంటనే వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆమె చాయిస్ తీసుకున్నారు. విజయశాంతి వంటి వారిని పెద్దల సభలో పంపించారు. కాంగ్రెస్ లో అన్ని వర్గాలు ఉండాలని ఆమె గట్టిగా కోరుకుంటున్నారు. కాంగ్రెస్ లో బలమైన ముఖ్యమంత్రి ఉన్నారు. అలాగే కీలకమైన సామాజిక వర్గానికి చెందిన ఉప ముఖ్యమంత్రి ఉన్నారు. సీనియర్ నేతలు మంత్రులు అయ్యారు. అనేక మందికి అవకాశాలు వచ్చాయి. కానీ ఇంకా రావాల్సిన వారు ఉన్నారని ఆమె గుర్తించారని అంటున్నారు. అదే విధంగా సమిష్టి నాయకత్వాన్ని ఆమె నమ్ముతున్నారని అంటున్నారు. ఈ క్రమంలోనే విజయశాంతి వంటి వారికి పదవులు దక్కాయని చెబుతున్నారు. అయితే ఇది ఇక్కడితో ఆగుతుందా లేదా అన్నదే చర్చ. ఇటీవల విజయశాంతి నటించిన ఒక కొత్త సినిమా ఈవెంట్ లో ఆమె మాట్లాడారు. ఈ ఈవెంట్ లో ఆమె సినిమాల గురించి రాజకీయాల గురించి చెప్పిన విషయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. తాను సినిమాల్లో మళ్ళీ నటిస్తానో లేదో తెలియదు అన్నారు. తనకు రాజకీయాల్లో ఎన్నో బాధ్యతలు ఉన్నాయని ఆమె చెప్పారు. తాను అక్కడ ప్రజల కోసం పనిచేయాలని ఆమె గుర్తు చేశారు.

## వాట్సాప్ పరిపాలన

అవినీతికి తావు లేకుండా, పారదర్శకత ఉండేలా జవాబుదారీతనంతో బెటర్ సర్వీసు అందేలా చర్యలు చేపట్టారని మంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అభినందించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా వాట్సాప్ గవర్నెన్స్ ఉండాలని ఆకాంక్షించారు. కుల ధృవీకరణ పత్రాల కోసం ఏటా సచివాలయాల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా ఈయాప్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే అవకాశం కల్పించడం ప్రజలకు ఉపయోగకరంగా ఉందని అన్నారు. అయితే వాట్సాప్ పరిపాలన వల్ల ఉపాధి కోల్పోతామని మీ సేవ నిర్వాకుల్లో ఉన్న అపోహలు తొలగించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయని,ఇది తమకు చాలా ఉపయోగపడుతుందనే నమ్మకం ప్రజలకు కల్పించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. నిరుద్యోగులకు ఈయాప్ ద్వారా ఉద్యోగ అవకాశాలు తెలియచేయాలని ఆయన సూచించారు. గత వైసీపీ పాలకులు బటన్ నొక్కడాన్ని నమ్ముకుంటే ఇప్పుడు మంత్రి నారా లోకేష్ టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని యోచిస్తున్నారని కొనియాడారు. వైసీపీ పాలనలో అందరి ఫోన్లు హ్యాక్ చేశారని ఆఖరికి తన ఫోన్ కూడా హ్యాక్ చేయడంవల్ల తాను ఆండ్రాయిడ్ ఫోన్ నుంచి ఐఫోనుకు మారాల్సి వచ్చిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సభ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు కూటమి పాలనలో అలాంటి ఇబ్బంది లేదని ఆయన అన్నారు.

## రూపాయికే స్మార్ట్ ఫోన్

# షార్ట్ ఫిల్మ్ ఆవిష్కరణ

### అందర్నీ ఆలోచింపచేస్తోందని మార్గాని వెల్లడి



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కళాకారుడు నరవ గోపాలకృష్ణ సారధ్యంలో ఎన్‌జికె న్యూస్ ప్రొడక్షన్ నెంబర్%-%1 పేరుతో రూపాయికే స్మార్ట్ ఫోన్ పేరుతో రూపొందించిన నాలుగున్నర నిమిషాల నిడివి కలిగిన షార్ట్ ఫిల్మ్‌ను మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం స్థానిక వివెల్ పురం మార్గాని ఎస్టేట్స్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్ రిమోట్ ద్వారా ఎల్ఇడి స్క్రీన్‌పై రూపాయికే స్మార్ట్ ఫోన్ షార్ట్ ఫిల్మ్‌ను విడుదల చేసారు. నరవ గోపాలకృష్ణ ప్రధాన పాత్రలో ఈ షార్ట్ ఫిల్మ్‌ను అర్జున్ భట్టా డైరెక్షన్, స్క్రీన్‌ప్లేలో రూపొందించారు. యువత వాహనాలు నడుపుతూ సెల్ ఫోన్ వాడటం పల్ల జరిగే అనర్థాలు, ఆ తరువాత వారి కుటుంబ సభ్యులు పడే ఇబ్బందులపై ఈ షార్ట్ ఫిల్మ్‌ను తయారు చేసారు. మార్గాని భరత్ మాట్లాడుతూ యువత సెల్‌ఫోన్ నడుపుతూ వాహనాలను డ్రైవింగ్ చేయడం ద్వారా చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడటంతో పాటు, వారు ఢకొట్టిన వాహనాలకు చెందిన వారికి ఏద్కైనా జరిగే వారి కుటుంబ సభ్యులు కూడా ఇబ్బందులు పడే పరిస్థితులు తలెత్తుతున్నా యన్నారు.ఈ షార్ట్ ఫిల్మ్ అందర్నీ ఆలోచింప చేస్తోందని నరవ గోపాలకృష్ణను అభినందించారు. నరవ మాట్లాడుతూ తనలో కూడా కళాతృష్ణను గమనించి ఈ షార్ట్ ఫిల్మ్‌ను సినీ రంగానికి చెందిన అర్జున్ ప్రోత్సహించారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు డాక్టర్ లంక సత్యనారాయణ, మజ్జి అప్పారావు, బిల్డర్ చిన్నా, మార్తి లక్ష్మి, మజ్జి నూకరత్నం, మార్గాని సుశీల తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...






## సత్యదేవ భక్తులకు తాగునీటి కొరత లేకుండా చూడండి

### - కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిరలి

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి సన్నిధికి వచ్చే భక్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలనూ తీసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి దేవస్థానం అధికార్లను ఆదేశించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం సత్యనారాయణ స్వామిని, ఆలయాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మంగళవారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో వి.సుబ్బారావు, వేద పండితులు జిల్లా కలెక్టరుకు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రధాన ఆలయం, యంత్రాలయంలోని స్వామి వారిని దర్శించు కున్నారు. నిత్య కళ్యాణ మండపం పక్కన ఉన్న మరుగు దొడ్లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. కొండవాలు ప్రాంతానికి అనుకుని ఉన్న ప్రదేశాల్లో నెలకు ఒకసారి ప్రత్యేక బాధ్యతగా తీసుకుని బాగా శుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం పంపా రిజర్వాయర్లోని స్నానాల ఘాట్ ను, పోలవరం లెఫ్ట్ కెనాల్ అక్విడేట్ పనులను ఇరిగేషన్, పోలవరం కెనాల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు తాగునీరు, రానున్న ఏప్రిల్,



మే నెలల్లో జరిగే చక్రస్నానం స్వామి వారి కళ్యాణం, శ్రీరామనవమి వంటి కార్యక్రమాల నేపథ్యంలో పంపా రిజర్వాయర్లో నీరు ఉండేలాగున, పోలవరం కెనాల్ నిర్మాణ పనులకు ఆటంకం లేకుండా చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యదేవు దర్శనం నిమిత్తం దేవాలయానికి వచ్చే భక్తులకు అవసరమైన తాగునీరుకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రానున్న ఏప్రిల్, మే నెలల్లో జరిగే చక్రస్నానం స్వామివారి కళ్యాణం, శ్రీరామనవమి వంటి కార్యక్రమంలో నేపథ్యంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. పంపాలో నీటి లభ్యత, పోలవరం కెనాల్‌కు నిర్మాణ పనులు జరుగుతున్నందున ఈ పదం పనులకు ఎటువంటి ఆటంకం తలెత్తకుండా అధికారులతో చర్చించి రెండు మూడు రోజుల్లో తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.రామ కృష్ణ, వి.నూకరత్నం, ఇరిగేషన్ ఈఈ జిశేషగిరిరావు, పోలవరం కెనాల్ ఈఈ డి.శ్రీనివాసులు, శంఖవరం మండల తాహసీల్దార్ అల్లాడి తాతారావు, ఎంపీడీవో ఎస్ఎస్.శర్మ,ఏ ఆర్డబ్ల్యూఎస్ డీఈ కెశ్రీదేవి, అన్నవరం మేసర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా, విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, దేవస్థానం ఏఈలు, సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఈఈ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులే సాగుకు మేలు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయ పద్ధతే సాగుకు మేలని మండల వ్యవసాయ అధికారి పడాల గాంధీ రైతులకు సూచించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం పెదమల్లాపురంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసి పండించిన కూరగాయలు, ఆకుకూరలు అమ్ముతున్న దుకాణాలను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన రైతులు, తన సిబ్బందితో మాట్లాడుతూ పలు సూచనలు ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ద్వారా సాగు చేసి నాణ్యమైన, పోషకాలు కలిగిన కూరగాయలు, ఆకు కూరలు తక్కువ ధరకే కొనుగోలుదార్లకు అందజేయొచ్చని సూచించారు. అనంతరం ధారమల్లాపురంలో రైతులకు రైతుల రిజిస్ట్రేషన్, చిరు ధాన్యాల




సాగు, పిఎం. కిసాన్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. జీడి మామిడి తోటల పెంపకం, మామిడి తోటల్లో చీడ పీడల నివారణ, బిందు, తుంపర సేద్యం పద్ధతుల అంశాలపై ఉద్యానవనశాఖ అధికారి పి.అరుణ్ కుమార్ రైతులకు సూచించారు. వివిధ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు సూచించారు. వ్యవసాయ సహాయకులు మణికంఠ, రజాక్, సిబ్బంది కొండమ్మ, బుజ్జమ్మ, మల్లీశ్వరి పాల్గొన్నారు.

## మహిళలను నమ్మించి నిలువెత్తు మోసం చేసిన కూటమి

- పింఛన్ తీసేసి ప్రజల కు తీవ్ర అన్యాయం చేస్తుంది కూటమి ప్రభుత్వం
- శాసన మండలిలో కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సమావేశాలలో 50 సంవత్సరాలు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు చెందిన మహిళలకు నెలకు నాలుగు వేల రూపాయలు పింఛన్ పథకాన్ని వర్తింప చేస్తారని చెప్పి మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని మంగళవారం



ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచినప్పటికీ మేనిఫెస్టోలో ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు 50 సంవత్సరాలు దాటిన వెంటనే నాలుగు వేలు పింఛను ప్రతినెలా ఇస్తామని మాయమాటలు చెప్పి ఈరోజు వరకు ఆ ప్రస్తావన గాని, బడ్జెట్లో దానికి సంబంధించిన కేటాయింపులుగాని చేయకుండా ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలను కూటమి ప్రభుత్వం మోసగించిందని ఆయన తెలియజేశారు. గత ప్రభుత్వంలో 65 లక్షల 49 వేల 864 మందికి పింఛన్లు పంపిణీ చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం 63 లక్షల 53 వేల 907 మందికి పింఛన్ మాత్రమే పంపిణీ చేసింది. అంటే సుమారుగా రెండు లక్షల మంది కి పింఛన్లు తీసివేసింది. ఇలా ప్రతినెల పింఛను సంఖ్య తగ్గిపోతుంది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం పింఛన్దారుల సంఖ్య పెరగాలి తప్ప తగ్గకూడదు. అలాంటిది ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం 2025-2026 సంబంధించిన బడ్జెట్లో పింఛను పథకానికి 32, 634 కోట్లు అవసరం కాగా, కేవలం 27,512 కోట్లు మాత్రమే కేటాయించింది. అంటే దీని అర్థం చాలామంది అర్హత ఉన్న వారికి పింఛన్ల తీసివేస్తామని ఈ గణాంకాల ఆధారంగా మనం చెప్పవచ్చు. గత ప్రభుత్వంలో మహిళలకు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా సమాజంలో గౌరవంగా స్వయంకృషితో బతకాలనే ఉద్దేశంతో జగన్మోహన్‌రెడ్డి వైయస్సార్ చేయూత పథకం ద్వారా ప్రతి మహిళకు సంవత్సరానికి 18,750 చొప్పున గడిచిన నాలుగు సంవత్సరాలలో 75 వేల రూపాయలు ఆర్థిక భరోసా అందజేసారు. తద్వారా లబ్ధిదారులు వివిధ రంగాలలో స్వయం ప్రతిపత్తితో ఆర్థిక పరిపుష్టితో బ్రతకాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేసి లక్షలాది మందికి చేదోడువాదోడుగా నిలిచారు. ఈ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ మహిళలను మోసం చేసి మోసపూరిత హామీలతో నయవంచను చేసి ఈరోజు ఇచ్చిన హామీలు కూడా నిలబెట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. తక్షణమే మీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చి మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగించాలని శాసనమండలిలో అధికార పక్షాన్ని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ డిమాండ్ చేశారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చింతపల్లి

### - వైస్ చైర్మన్‌గా మోటిపల్లి బాపిరాజు





**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మండపేట మండలం చిన ద్వారపూడి కి చెందిన బి.సి.శెట్టి బలిజ కులానికి చెందిన చింతపల్లి రామకృష్ణను నియమిం చారు. వైస్ చైర్మన్‌గా కపిలేశ్వరపురం మండలం చిన కోరిమిల్లికి చెందిన ఒ.సి కాపు కులానికి చెందిన మోటిపల్లి బాపిరాజుని ఎంపిక చేశారు. కూటమి ప్రభుత్వం ఇరువురి పేర్లను ఖారారు చేసినట్లుగా రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మంగళవారం తెలిపారు.

## మండపేటకు నిధులు కేటాయించాలి

### అసెంబ్లీలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్ఆర్‌జిఎస్ నిధుల్లో వెనుక బడ్డ మండపేట నియోజకవర్గానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా నిధులు కేటాయించాలని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. అసెంబ్లీలో మంగళవారం ఆయన తన గళాన్ని వినిపించారు. జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా వచ్చే



గ్రాంటు కొన్ని జిల్లాలలో సుమారు రూ. 30.00 నుండి 40.00 కోట్లు ఇస్తున్నారని వివరించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ జిల్లాలో అయితే కనీసం రూ. 20.00 కోట్లు, రాజమండ్రి కి కనీసం రూ. 18.00 కోట్లు ఇచ్చారన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని తన మండపేట నియోజకవర్గంలో రూ. 5.50 కోట్లు చాలా తక్కువగా ఇచ్చారని అవేదన వ్యక్తం చేశారు. దీనిని అందరికీ సమన్యాయం చేయలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రకరకాల స్కీముల ద్వారా వచ్చేగ్రాంటును, జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా తక్కువ గ్రాంటు వచ్చే నియోజకవర్గాలకు బదలయిస్తు ఎక్కువ గ్రాంటు ఇవ్వాలని డిప్యూటి సి.ఎం, పంచాయితీరాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్‌ని అసెంబ్లీ సమావేశంలో అంచనాల కమిటీ చైర్మన్,ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కోరారు.

## కలెక్టరేట్లో, జిల్లాస్థాయి సమీక్ష కమిటీ సమావేశం

### - కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధ్యక్షతన




**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** బ్యాంకు రుణంతో ముడిపడి ఉన్న సంక్షేమ పథకాల లక్ష్యాలకు అనుగుణంగా రుణాల కల్పన జరగాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ బ్యాంకర్లను కోరారు మంగళవారం స్థానిక కలెక్టరేట్లో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నాలుగవ త్రైమాస్కానికి సంబంధించి జిల్లా సంప్ర దింపు లు కమిటీ జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావే శాలు సంయు క్తంగా నిర్వహించారు 2024- 25 సంవత్సరా నికి జిల్లా వార్షిక ను ప్రణాళిక ఆమలులో భాగంగా సాధించిన ప్రగతి లక్ష్య సాదన పురోగతిపై సమీ క్షించారు. ప్రాథమిక రంగ సెక్టార్ వ్యవసాయ రంగం ఆధారంగా ఉన్న కోనసీ మ జిల్లా ఆర్థిక ప్రగతికి ప్రజల సంక్షేమానికి బ్యాంకర్ల భాగ స్వా మ్యం ఎంతైనా అవస రమని జిల్లా కలెక్టర్ తెలి పారు. కౌలు రైతులకు పంట రుణాలను తప్పనిసరిగా అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. 10 కోట్ల లోపు నిర్మాణ వ్య యంతో నిర్మించే వంతెనలకు బ్యాంకు రుణం అందిం చేందుకు యోచన చేయాలని ఆ యొక్క రుణాన్ని టోల్ రూపంలో వసూల్ చేసి తిరిగి చెల్లించడం జరుగు తుంద న్నారు. విదేశాలకు ఉద్యో గరీత్యా వెళ్లే వారికి అన్ని ప్రామాణిక అనుమ తులను ఇప్పించడం జరుగుతుందని విదేశాలకు వెళ్లే నిరుద్యోగ యువత కు ప్రాథమిక దశలో ఖర్చుల నిమిత్తం కనీసం 3,4,లక్షలు ఖర్చవుతుందని, ఈ యొక్క ఖర్చును రుణంగా ఇప్పించేందుకు బ్యాంకులు యోచన చేయాలని ఆయన సూచించారు. విదేశాల్లో స్థిరపడిన అనంతరం త రుణాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు ప్రాధా న్యత రంగాలకు ఎక్కువగా నిధులు కేటాయిస్తూ బ్యాంకుల వారీగా లక్ష్యాలు చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ఆర్థిక ప్రగతే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రాయోజిత పదకాలను సఫలీ కృతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమన్నారు. రుణ ప్రణాళిక కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకో నేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళిక కింద డిసెంబరు 20 24 నాటిక పురోగతిని చూస్తే వ్యవసాయ రంగానికి సంబం ధించి 94.53 % లక్ష్యాన్ని సాధించినట్లు ఎం ఎస్ ఎం ఈ నిర్దేశిత లక్ష్యసాధనలో 103. 91 శాతం సాధిం చినట్లు తెలిపారు ప్రాధాన్యతా రంగానికి సంబంధించి నిర్దేశిత లక్ష్యాలలో 97. 63 శాతాన్ని సాధించిన ట్లు తెలిపారు. మొత్తం నిర్దేశితే లక్ష్యాలలో 99. 69 శాత%శీ% రుణ లక్ష్యాల ను సాధిం చినట్లు తెలిపారు. వివిధ పథకాల కింద ప్రతిపా దించిన యూనిట్లకు సభ్యుల అనుమతితో ఆమోదించారు. జిల్లాలో కొబ్బరి ముడిసరుకు ఆధారత పరిశ్రమ స్థాపనకై ఇతోది కంగా రుణాలు వివిధ పథకాల ద్వారా కల్పించి




కోనసీమ ప్రజానీకం జీవనో పాదులను మెరు గుపరిచే దిశగా అధికా రులు బ్యాంకర్లు పూర్తి సమన్వయం వహించా లన్నారు తీర ప్రాంత ఆవా సాలకు ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం ద్వారా ఒక్కొక్క ఆవాసానికి ఒక్కొక్క సూర్యఘర్ యూనిట్ యుపిఎస్తో ఏర్పాటు చేసేందుకు నాబార్డ్ ద్వారా ఏర్పాటుకు ప్రతిపాదించాలని సూచించారు. అదేవిధంగా యూనిట్ల ఏర్పాటుకు ఏపీ ట్రాన్స్కో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశిం చారు రుణ లక్ష్యాలను చేరుకొనేందుకు బ్యాంకర్లు జిల్లా అధికారులు, సమన్వయంతో వ్యవహరిం చాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు దిశగా ప్రోత్స హించడంలో భాగస్వా ములు కావాలని కోరారు. ప్రధాన మంత్రి ఉపాది కల్పన కార్యక్రమం, స్టాండప్ ఇండియా, ప్రదానమంత్రి ముద్రా యోజన, పీఎం స్వానిది, ఏపీ టిడ్కో పీఎంఏవై, రుణాల కల్పన ఆర్థిక అక్షరాస్యత పెంపుదల తదితరాలపైనా సమా వేశంలో సమీక్షించారు. బ్యాంకింగ్ రంగ సేవల ద్వారా ఆర్థిక చేయూత అన్ని రంగా లకు అందించాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋుణ లక్ష్యాలు, సాధిం చిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధుల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యంగా ప్రాథమిక రంగ సెక్టార్ ఆర్థిక ప్రగతికి ఇతోదికంగా సహాయపడా లన్నారు. బ్యాంకర్లు సమర్థ వంతంగా పని చేస్తేనే ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు.. అర్హులైన వివిధ కార్పొరే షన్ల లబ్ధిదారులకు చేనేతలకు, మత్స్య కారులకు రుణాలు అందించి ఆర్థికంగా చేయూ తనివ్వాలని సూచించారు. అంతేకాకుండా ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై.. ప్రత్యేక దృష్టి సారించా లని జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచిం చారు. ఎం ఎస్ ఎం ఈ రుణాలను కేంద్రం సుల భతరం చేసిందని జీవన నాణ్యత పెంచ డానికి దేశ ఆర్థిక అభి వృద్ధికి వెన్నె ముకైన ఎం ఎస్ ఎం ఈ లు మరిన్ని నెలకొల్పితే ఉపాధి, వ్యాపార అవకాశాలు సృష్టించి ఆర్థిక అభివృద్ధికి చేయూతనిస్తాయ న్నారు. చివరిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంధుల కొరకు బ్రెయిలీ లిపి తో రూ పొందించిన ఆర్థిక అక్షరాస్యత పుస్త కాన్ని ఆవిష్కరించా రు తొలుతగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ డిసిసి, డిఎ ల్ఆర్సి సమావేశం కు సంబంధిం చిన గత సమావేశపు యూనిట్స్ పై తీసుకున్న చర్యలను అజెండా, వివరాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ మేనేజర్ నవీన్ లీడ్ బ్యాంక్ కన్వీనర్ సాయి మనోహర్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి కేశవ వర్మ, డి ఆర్ డి ఏ పి డి శివశంకర ప్రసాద్ వ్యవసాయ అధికారి బోసు బాబు, ట్రాన్స్కో ఎస్సీ ఎస్ రాజబాబు, సిడ్బి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు వివిధ బ్యాంకుల ప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## పలు రాజకీయ పార్టీలతో సమావేశం

**- అర్.డి.ఒ కె.మాధవి**

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నియోజకవర్గంలో ని వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమై వారి సూచనల ను సలహాలను స్వీకరించిన ఎన్నికల అధికారి మరియు ఆర్డీవో కే మాధవి ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటెద్దు బాబి, జనసేన నాయకులు ఏడిద శ్రీను, చిక్కాల సతీష్, టిడిపి నాయకులు భాస్కర్ల రామకృష్ణ, విల్సన్ బాబు, భారతీయ జనతా పార్టీ నుండి దూది రాజేష్, మరియు ఏలేశ్వరపు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ నూకపెయ్యి చిన్న జన్మదిన వేడుకలు

**- కత్తుల బాలరాజుకి సన్మానం**

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నూకపెయ్యి చిన్న పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఘనంగా మంగళవారం బుల్లియ్య నివాస గృహంలో నిర్వహించారు. నూకపెయ్యి చిన్నకి ఘనంగా సన్మానం చేశారు. మాజీ ఎంపీటీసీ కత్తుల బాలరాజుకి బులియ్య సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లేటికురు సర్పంచ్ జల్లి బాలరాజు, వీరా ప్రకాశం, కత్తులు బాలరాజు, గోడ వెంకటరావు పాల్గొన్నారు.


విశ్వం వాయిస్

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

బుధవారం 19/ మార్చి/2025

www.viswamvoice.com






# వివిధ విభాగాల ఇంజనీర్లతో కలెక్టర్ సమావేశం



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సెంట్రల్ డెల్టాలో భౌగోళిక పరిస్థి తులు భూ స్థితిగ తులను దృష్టిలో ఉంచు కొని రహదారుల నిర్మా ణం, ఏటిగట్లు వంట కాలువలు గట్లు, మురు గు కాలువలు గట్లు క్రిందికి జారిపోకుండా ఉండి బలోపే తానికై కొబ్బరి పీచుతో తయా రుచేసిన జియో టాక్స్ టైల్స్ మ్యాట్లతో ఆధునిక సాంకేతికతను జోడించి పది కాలాల పాటు మన్నికతో నిలి చేలా నిర్మించేందుకు విధివి ధానాలను రూపొం దించడం జరుగుతో%శీ%దని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు మంగ ళవారం స్థానిక కలెక్టరేట్ నందు వివిధ విభాగాల ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి జిల్లాలో రహదారులు కాలువలు ఏటి గట్లు డ్రైనేజ్ గట్లు బలోపేతానికి అవసర మైన సాంకేతికతను గూర్చి చర్చించారు. ఇ ప్పటికే వివిధ రహదా రులు వాటి తిరిగే ఓవ న్లిసి ధాన్యం లారీ వంటి భారీ వాహనాల రద్దీకి అను గుణంగా ప్రామాణిక ధరలకు (ఎస్ ఎస్ ఆర్) అదనంగా సాంకేతిక పరంగా ఖర్చు లను జోడిస్తూ కిలోమీటర్ కు అయ్యే ఖర్చులను ఇంజనీర్లు గణించడం జరిగిందని వీటి ఆధా రంగా వచ్చే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుండి మంజూరయ్యే రోడ్ల నిర్మాణాలలో అధునాతన సాంకేతిక తను ఖర్చును జోడిస్తూ రోడ్ల నిర్మాణాలకు ప్రతి పాదించాలని ఇంజనీర్లను ఆదేశించారు రహదా రులు బలోపేతానికి కొబ్బరి ముడి సరుకు ఆధారంగా తయారయ్యే జియో టాక్స్ టైల్స్ జియో సింథ టిక్, బీటీ మెటీరి యల్ వెట్ మిక్స్ తదితర లేయర్లతో రహదారులు మన్నికను పెంచాలని అదే విధంగా ఏటి గట్లు కాలువ గట్లు మురుగు కాలువల గట్లపై ఉన్న రోడ్ల బలోపేతానికి గట్లు బలోపేతానికి ఎస్ ఎస్ ఆర్) ప్రామాణిక ధరలకు అదనంగా సాంకేతికత ఖర్చును జోడించి సుదీర్ఘ కాలం పాటు మన్నిక ఉండేలా ప్రతిపాదన సిద్ధం చేయా లని డ్రైనేజీ జల వనరుల ఇంజనీర్లను ఆదేశించారు. అదేవిధం గా మహాత్మా గాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హా మీ మెటీరియల్ గ్రాంటు తో నిర్మించే రోడ్లకు ఈ యొక్క జియో టెక్స్టైల్స్ జియో సింథటిక్ సాంకేతి కతను జోడించేలా ప్రతి పాదించాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమం లోడ్వామా పథక సంచాలకులు ఎస్ మధుసూదన్, ఎల్ డి ఎం కేశవ వర్మ, జిల్లా పరిశ్ర మల కేంద్రం జనరల్ మేనేజర్ పీకే పీ ప్రసాద్ ఆర్ అండ్ బి ఎస్ ఇ, బి రాము, డ్రైనేజీ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం వివి కిషోర్, పంచాయతీ రాజ్ డి ఈ మన్యం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ నిర్లక్ష్యం.. పత్రికా కథనంపై స్పందించిన కలెక్టర్

**- శాఖాపరమైన చర్యలకు ఆదేశాలు**



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల 17వ తేదీ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైన రోజు సోమవారం స్థానిక నల్ల వంతెన సమీపంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల నందు "సిమెంట్ బస్తాలు తరలింపు విద్యాశాఖ నిర్లక్ష్యం "అనే శీర్షికన ప్రచు రితమైన పత్రిక కథనంపై జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తీవ్రంగా స్పందించారన్నారని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష మంగళవారం ఒక ప్రక టన ద్వారా తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమా ర్ స్థానిక ఆర్డిఓ కే మాధవి జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాషా లను విచారణాధికారులుగా నియమించి నివేదికను కోరగా పరీక్ష సమయానికి కొన్ని గంటల ముందు సిమెం ట్ బస్తాలు తరలింపు అనేది వాస్తవమని తేలడంతో పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మీనాకు మార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్లు అలసత్వం ప్రదర్శించినట్లు విచారణలో వెల్లడి కావడంతో శాఖాపరమైన చర్యలకు జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు డిఇఓ తెలిపారు. వీరు ఇరువురిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసు కోవడం జరుగుతుందని డీఈవో తెలిపారు. ఇకపై ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని ఇరువురిని హెచ్చరించినట్లు డిఈఓ, తెలిపారు.

## ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో విద్యానిధి విద్యార్థుల ప్రతిభ

**రాఅమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురంలో పికె చెస్ అకాడమీ వారు జిల్లా స్థాయిలో నిర్వహించిన ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో, విద్యనిధి పాఠశాల విద్యార్థులలో కొంతమంది ట్రోఫీలు మరియు నగదు బహుమతిని గెలుచుకున్నారు. టి వెంకటేష్, గ్రేడ్ 8 3వ స్థానంలో నిలిచి ట్రోఫీ మరియు నగదు బహుమతి రూ.1000 గెలుచుకున్నారు. ఎస్ శ్రీ సంతోష్, గ్రేడ్ 9 5వ స్థానంలో నిలిచి రూ.650 నగదు బహుమతిని గెలుచుకున్నారు. బి.నానిబాబు, గ్రేడ్ 9 6వ స్థానంలో నిలిచి రూ.500 నగదు బహుమతిని గెలుచుకున్నారు. పి.ధరణి, గ్రేడ్ 8 15 లోపు విభాగంలో 1వ స్థానంలో నిలిచి ట్రోఫీని గెలుచుకుంది. బి సూరత్ వెస్లీ గ్రేడ్ 7 13 లోపు విభాగంలో 2వ స్థానంలో నిలిచి ట్రోఫీని గెలుచుకున్నాడు. బి జాన్ బ్లెస్సీ, గ్రేడ్ 6 11లోపు విభాగంలో 1వ స్థానంలో నిలిచి ట్రోఫీని గెలుచుకుంది. సాధించిన వారందరికీ అభినందనలు విద్యానిధి అధినేత..



## విద్యార్థులకు సైబర్ క్రైమ్ దిశ, నిర్భయ చట్టాలపై అవగాహన సదస్సు






**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళలపై జరుగుతున్న. అగాహిత్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ సీఐడీ డాక్టర్ రవిశంకర్ అయ్యర్ ఆదేశాలపై రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమములో మహిళల భద్రత. వారికున్న హక్కులు చట్టా ల ప్రస్తుతం కొత్తగా వచ్చిన చట్టాలు కోసం వివరించారు.సైబర్ నేరాల. నియంత్రణ. వాటిపై అప్రమత్తం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమములో అష్మఫర్విన్ అడిషనల్ ఎస్పీ సీఐడీ వారి ఉత్తర్వుల మేరకు. స్వామి ఇన్స్పెక్టర్ సీఐడీ. రత్న ప్రసాద్, ఇన్స్పెక్టర్ సీఐడీ వెంకటేశ్వరరావు ఇన్స్పెక్టర్ సీఐడీ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీఐడీ సిబ్బంది. మరియు కాలేజి సిబ్బంది. పాల్గొన్నారు

## సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బొద్దవరంలో పర్యటన

**కోటనందూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు బేబీ రాణి ప్రజా చైతన్య యాత్రలో భాగం గా మంగళవారం నాడు బోధవరం గ్రామంలో పర్యటించి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. కూటమి అధికారం చేపట్టి సుమారు సంవత్సరం కాలం అవుతున్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రజలకు అందజేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు.మహిళలందరికీ ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి నెలకు 1500 ఇస్తామని , ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ,ఇంట్లో ఎంతమంది చిన్నపిల్లలు ఉంటే వారందరికీ తల్లికి వందనం పథకాలు, ప్రజలకు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడండి

**- ఎంపిడిఓ కృష్ణమోహన్**



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ బి.కృష్ణమోహన్ పంచాయతీ కార్య దర్శులు, సిబ్బందితో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణమోహన్ మాట్లాడుతూ వేసవిలో గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకు గ్రామం వారీగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు.పి -4 సర్వేలో నూరు శాతం సాధించినందుకు సిబ్బందిని అభి నందించారు. నూతనంగా ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో పిర్యాదులు నమోదు చేసిన పౌరుల వద్ద ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి సెక్రటరీ లు చొరవ తీసుకుని త్వరగా మండల లక్ష్యం 614 పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం బోడసకుర్రులో ఈ ఫీడ్ బ్యాక్ ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణమోహన్, ఈఓ ఆర్డీయు నాగేంద్ర కార్యదర్శులు సత్య నారాయణరాజ్ మోహన్ సాయి బాబు శ్రీనివాస్ కనకమ్మ సిబ్బంది పాల్గొన్నారు.



## చైర్‌పర్సన్ పీఠం అధిరోహించి నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తి

**- పట్టణ ప్రజల ఆదరణ మరువలేనిది**
**- చైర్‌పర్సన్ రాణి**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** నాలుగేళ్ల క్రితం మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు తమపై చూపిన ఆదరణ మరువలేనిదని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పేర్కొన్నారు. పదవి ప్రమాణ స్వీకారం చేసి నాలుగు ఏళ్లు పూర్తి ఆయన సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడారు. సాధారణ గృహిణి నుండి పట్టణ ప్రథమ పౌరురాలు గా ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అందుకు కారణమైన తమ అధినాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, రెడ్డి రాజబాబులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తమ విజయానికి విశేష కృషి చేసిన వైఎస్ఆర్సీపీ నాయకులకు, కార్యకర్తలకు, ముఖ్యంగా తన విజయం కోసం అహర్నిశలు శ్రమించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదేరోజు మార్చి 2021లో తాము ప్రమాణ స్వీకారం చేసి పాలన ప్రారం భించామన్నారు. పట్టణాభివృ ద్ధికి తమ వైఎస్ఆర్సీపీ కౌన్సిల్ పాలనలో రూ 27కోట్ల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. ఇంకా రు,30లక్షల రూపాయలతో పనులు జరుగు తున్నాయని చెప్పారు. దాదాపు రు.10కోట్ల రూపాయల పనులు ఆరంభించాల్సి వుందని వెల్లడించారు.

## ఏమైంది 50 సంవత్సరాలకే బీసీలకు పింఛన్

**- కూటమి ప్రభుత్వం మరిచిందా...**
**- ప్రశ్నల వర్షం కురిపించిన తోట**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్ని కల్లో ఇచ్చిన ముఖ్య హామీ లలో ఒకటి బీసీలకు 50 సంవత్సరాలకే ఫించన్ అమలు ఏమైందని ఎమ్మె ల్సీ తోట శాసనమండలి సమావేశంలో నిలదీశారు. ఇటువంటి మోసపూరిత హామీల వల్ల ప్రజలు మరొకసారి మోసపోయామని గుర్తించారని తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. గత ఏడాది ఏప్రిల్ 11న చంద్రబాబు ఎన్నికల హామీగా బి.సి.లకు 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ అందచేస్తామని ప్రకటించారన్నారు. ఈ హామీ నిలపెట్టుకోవా లని కోరారు. దీనిపై ప్రభుత్వం వివరణ ఇవ్వలేకపోయిందని ఆయన విమర్శించారు.

### స్వచ్ఛమైన తాగునీరు అందించాలని వినతి



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టణంలో సరఫరా అవు తున్న తాగునీరు రంగు మారి మురికినీరులా ఉం ని, ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించా లని మంగళవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవికి పలువురు వినతిపత్రం అందజేశారు. దీనిపై గత నెల రోజులు గా పత్రికల్లో కథకానల్లో ఛైర్‌పర్మన్‌కు వస్తున్నాయని వివరిం చారు. రంగు మారిన మంచినీటి తాగేందుకు ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని నమోనాలు చూపించి దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సలాది సతీష్ నాయుడు తోపాటు పలు వురు కోరారు. అదేవిధంగా 13వ వార్డులో రోడ్డు, డ్రెయినేజీల పరిస్థితి అధ్నంగా ఉందని వాటిని ఆధునికరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మున్సిపల్ ఉన్నత అధికారులకు కూడా మంచినీటి నమూనాలు చూపించి సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలాది సతీష్‌నాయుడు, అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.



## 12వ పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు చేయాలి

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉద్యోగులకు పిఆర్‌సి కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలని, ఐఆర్ ప్రకటించాలని ఎపి ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కోరారు. సోమవారం తహశీల్దార్ పి.త్రినాధరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి అత్తిలి వీరవెంకటసత్యనారా యణ మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులకు రావలసిన డిఆర్ బకాయిలు వెంటనే ఇప్పించాలని కోరారు. గత పిఆర్‌సిలో తగ్గించిన ఎడిషనల్ క్వాంటం ఆఫ్ ది పెన్షన్ పూర్వ పద్ధతిలో 70 ఏళ్లకు 10 శాతం, 75 ఏళ్లకు 15 శాతంను పునరుద్ధరణ చేసి ఇప్పించాలని కోరారు. ఇహెచ్‌ఎస్ కార్డుపై వైద్యం చేయలేమని, మెడికల్ రీయంబర్‌మెంట్‌పై వైద్యం చేయించుకోమని హాస్పిటల్ వర్గాలు అంటున్నాయని అన్నారు.




## ఒకే సమయంలో రెండు ప్రమాదాలు

**తూర్పుగోదావరి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీలో వేర్వేరు జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో పలువురి పరిస్థితి విషయంగా ఉన్నట్లు తెలియవచ్చింది. సమాచారం అందు కున్న పోలీసులు ఆయా సంఘటన ప్రదేశాలకు వెళ్లి క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏలూరు వద్ద జాతీయ రహదారిపై వరుస ప్రమాదాలు జరిగాయి. ఒకే సమయంలో రెండు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఏలూరు శివారు జాతీయ రహదారిపై లారీని వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. కాకినాడ నుండి గుంటూరు వెళుతున్న అల్ట్రా డీలక్స్ ఆర్టిసి బస్సు.. లారీని ఢీ కొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న 12 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.





## సాగు నీరు లేక పంట పొలాలకు బీటలు



**కాజులూరు (కాకినాడ), విశ్వం వాయిస్ న్యూస్ :** శివారు భూములకు సాగునీరు లేకపోతే పంట పొలాలు ఎలా ఉంటాయో అదే పరిస్థితి మండలంలోని ఆర్యవటం శివారు తుమ్మలపల్లి లంక తో పాటు అనేక శివారు గ్రామాలలో ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగుతుంది. ఆరుగాలం శ్రమిస్తే గాని చేతికందని పంట ఆదిలోనే రైతులు పాలిట శాపంగా మారిం ది. మండలంలోని ఆర్యవటం శివారు తుమ్మలపల్లి లంకతో పాటు శివారు భూములు కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుంది అధికారులు సాగు చేయమని చెప్తేనే సాగుకు ఉపక్రమించిన రైతులకు ఆదిలోనే కష్టాలు ప్రారంభమయ్యాయి సాగు అనంతరం పూర్తిస్థాయిలో నీరు లేకపోవడంతోనే ప్రారంభం లోనే కొన్ని ఎకరాలు సేద్యం నిలిపివేశారు. మరికొంత భూమి ఎకరాల సేద్యం చేపట్టారు. అయితే కొద్దిగా నీరు వస్తుండడం తో సాగుకు ముందుకు ఉపక్రమించారు. తుమ్మలపల్లి లంకలో 15 ఎకరాల రైతులకు ఆశనిపాతంగా తయారైంది. కొంతమంది రైతులు మాత్రం బోర్లు సాయంతో పంట సేద్యం చేస్తున్నప్పటికీ తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు అధికారులు స్పందించి పంట పొలాలకు నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కౌలు రైతులు గీశాల కొండయ్య, గీసాల ఆదిలక్ష్మి, పోల్నాటి హనుమంతరావు, గీశాల అప్పారావు, గంజా పట్టాభి కోరుతున్నారు.

## లక్ష్యాలకు అనుగుణంగా రుణాల కల్పన

**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** బ్యాంకు రుణంతో ముడిపడి ఉన్న సంక్షేమ పథకాల లక్ష్యాలకు అనుగుణంగా రుణాల కల్పన జరగాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ బ్యాంకర్లను కోరారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన నాలుగవ త్రైమాస్యానికి సంబంధించి జిల్లా సంప్ర దింపు లు కమిటీ జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశాలు సంయు క్తంగా నిర్వహించారు. 2024- 25 సంవత్సరానికి జిల్లా వార్షిక ప్రణాళిక ఆమలులో భాగంగా సాధించిన ప్రగతి లక్ష్య సాధన పురోగతిపై సమీక్షించారు. కౌలు రైతులకు పంట రుణాల ను తప్పనిసరిగా అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. రూ.10 కోట్ల లోపు నిర్మాణ వ్యయంతో నిర్మించే వంతెనలకు బ్యాంకు రుణం అందించేందుకు యోచన చేయాలన్నారు. ఆ యొక్క రుణాన్ని టోల్ రూపంలో వసూల్ చేసి తిరిగి చెల్లిస్తార న్నారు. విదేశాలకు ఉద్యో గరీత్యా వెళ్లే వారికి అన్ని ప్రామాణిక అనుమతులను ఇప్పిస్తారన్నారు. విదేశాలకు వెళ్లే నిరుద్యోగ యువత కు ప్రాథమిక దశలో ఖర్చుల నిమిత్తం కనీసం రూ.3 లేదా రూ.4లక్షలు ఖర్చవుతుందన్నారు. ఈ యొక్క ఖర్చును రుణంగా ఇప్పించేందుకు బ్యాంకులు యోచన చేయాలని ఆయన సూచించారు. విదేశాల్లో స్థిరపడిన అనంతరం రుణాన్ని తిరిగి చెల్లిస్తార న్నారు. ఆర్థిక ప్రగతే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అమలు చేస్తున్న ప్రాయోజిత పథకాలను సఫలీకృతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమ న్నారు. రుణ ప్రణాళిక కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకో నేందుకు కృషి చేయాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళిక కింద డిసెంబరు 2024 నాటిక పురోగతిని చూస్తే వ్యవసాయ రంగానికి సంబంధించి 94.53 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు ఎంఎస్ఎంఇ నిర్దేశిత లక్ష్యసాధనలో 103.91 శాతం సాధించినట్లు తెలిపారు ప్రాధా న్యతా రంగానికి సంబంధించి నిర్దేశిత లక్ష్యాలలో 97.63 శాతాన్ని సాధించిన ట్లు తెలిపారు. మొత్తం నిర్దేశితే లక్ష్యాలలో 99.69 శాతం రుణ లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు. వివిధ పథకాల కింద ప్రతిపా దించిన యూనిట్లకు సభ్యుల అనుమతితో ఆమోదించారు. జిల్లాలో కొబ్బరి ముడిసరుకు ఆధారిత పరిశ్రమ స్థాపనకై ఇతోధి కంగా రుణాలు వివిధ పథకాల ద్వారా కల్పించి కోనసీమ ప్రజానీకం జీవనోపా దులను మెరు గుపరిచే దిశగా అధికా రులు బ్యాం కర్లు పూర్తి సమన్వయం వహించాలన్నారు. తీర ప్రాంత ఆవా సాలకు ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం ద్వారా ఒక్కొక్క ఆవాసానికి ఒక్కొక్క సూర్య ఘర్ యూనిట్ యుపిఎస్తో ఏర్పాటు చేసేందుకు నాబార్డ్ ద్వారా ఏర్పాటుకు ప్రతిపాదిం చాలన్నారు. అదేవిధంగా యూనిట్ల ఏర్పాటుకు ఏపీ ట్రాన్స్కో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్రా యోజన, పీఎం స్వానిది, ఎపి టిడ్కో పిఎంఎవై, రుణాల కల్పన ఆర్థిక అక్షరాస్యత పెంపుదల తదితరాలపైనా సమా వేశంలో సమీక్షించారు. బ్యాంకింగ్ రంగ సేవల ద్వారా ఆర్థిక చేయూత అన్ని రంగా లకు అందిం చాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల రుణ లక్ష్యాలు, సాధిం చిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధుల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అర్హులైన వివిధ కార్పొరే షన్ల లబ్ధిదారులకు చేనేతలకు, మత్స్య కారులకు రుణాలు అందించి ఆర్థికంగా చేయూ తనివ్వాలన్నారు. తొలుతగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ డిసిసి, డిఎల్ఆర్‌సి సమావేశానికి సంబంధించిన గత సమావేశపు యూనిట్లపై తీసుకున్న చర్యలను అజెండా, వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్‌బిఐ మేనేజర్ నవీన్ లీడ్ బ్యాంక్ కన్వీనర్ సాయి మనోహర్, ట్రాన్స్‌కో ఎస్ఇ ఎస్.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## సునీత విలియమ్స్‌కు స్వాగతం పలుకుతూ వివేకానంద విద్యార్థుల మానవహారం




**రాజోలు (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్ :** 9 నెలల అంతరిక్షవాసం ముగించుకుని భారత సంతతికి చెందిన నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బచ్ బారీ విల్మోర్ లు బుధవారం తెల్లవారుజామున భూమికి తిరిగిరానున్న నేపథ్యం లో మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం లోని వివేకా నంద విద్యార్థులు సునీత అంటూ మానవహారంగా ఏర్పడి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ పి.వి.వి.వర ప్రసాద్ మాట్లాడుతూ ఐఎస్ఎస్ లో 9 నెలల పాటు గడపాల్సి వచ్చినా సునీత ఎక్కడా డీలాపడలేదని, మొక్కవోని ఆత్మస్థైర్యం ప్రదర్శించారని ఆమెను ప్రశంసిం చారు. ఒకొక్కసారి పరిస్థితులు మనకు అనుకూలంగా లేక పోయినా ఆత్మస్థైర్యంతో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ విషయంలో సునీత విలియమ్స్ బృందం యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ప్రతికూల వాతావరణం, పరిస్థితులలో కూడా అంతరిక్షంలో వ్యాయామం చేయడం మానలేదట ! అంటూ క్రమశిక్షణ కలిగిన వ్యక్తులు అద్భుతాలు సాధిస్తారని తెలిపారు. సునీత యు ఆర్ గ్రేట్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈ టీ తాగితే పీరియడ్ టైమ్‌లో వచ్చే కడుపు నొప్పికి చెక్



ప్రతి ఒక్కరు కూడా తమపై తాము శ్రద్ధ పెట్టాలి. అప్పుడే అందంగా ఉండడానికి వీలవుతుంది. మహమ్మారి కారణంగా చాలామంది అనేక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. శారీర కంగా, మానసికంగా కూడా దృఢంగా ఉండడం ముఖ్యం. అయితే అందంగా, ప్రశాంతంగా ఉండాలని చాలా మంది అనుకుంటూ ఉంటారు. కానీ తగిన శ్రద్ధ పెట్టరు. అటువంటి వాళ్ళు ప్రతి రోజు ఈ పద్ధతిని అనుసరించారు అంటే తప్పకుండా అందంగా ఉంటారు అదే విధంగా ప్రశాంతంగా, ఒత్తిడి లేకుండా హాయిగా ఉండచ్చు. పర్సనల్ కేర్ అనేది చాలా ముఖ్యం. అందంగా ఉండ డం, చర్మాన్ని శుభ్రంగా ఉంచుకోవడం కూడా చాలా ముఖ్యం. అయితే ప్రతి ఒక్కరూ ఈ విధంగా అనుసరిస్తే తప్పకుండా అందంగా ఉండొచ్చు మరియు శుభ్రంగా ఉండొచ్చు. మరి ఇక ఆలస్యం ఎందుకు ఈ పద్ధతుల గురించి ఇప్పుడు చూద్దాం. సాధారణంగా మనం స్పాకి వెళ్ళినప్పుడు వివిధ రకాల పద్ధతులని అనుసరి స్తూ ఉంటారు అయితే ఇంట్లోనే మనం ఆ విధంగా తయారు చేసుకోవచ్చు. గోరు వెచ్చని నీళ్ళలో కాసేపు ఉండి. ఆ తర్వాత బాడీ వాష్ చేసుకుంటే బాగుంటుంది. బాడీని వాష్ చేసేటప్పుడు మంచి సువాసన నూనె సువాసన లిచ్చే సబ్బులు వంటివి ఉపయోగించ వచ్చు. ఇలా చేయడం వల్ల అందంతో పాటు మీ మనసు ఎంతో ప్రశాంతంగా, మజిల్స్ ఎంతో రిలాక్స్ గా ఉంటాయి కాబట్టి తప్పకుండా రెగ్యులర్‌గా ఈ పద్ధతిని ఫాలో అవ్వండి.అదే విధంగా ఇది కూడా చాలా ముఖ్యం. ఎప్పుడూ కూడా ముఖాన్ని అందంగా ఉంచుకోవాలి. ఎప్పటికప్పుడు మేకప్‌ని శుభ్రంగా తొలగించాలి. మేకప్ రిమూవల్ లేదా వైప్స్ సహాయంతో మేకప్‌ని తొలగించుకోవాలి. ఆ తర్వాత క్లీన్సర్‌ని ఉపయోగించండి అది అయిపోయిన తర్వాత ఎక్స్‌ఫోలియేట్ చేసి మృత కణాలను తొలగించండి. ఇలా ఈ విధంగా చేసిన తర్వాత మాయిశ్చ రైజర్‌ని ఉపయోగించండి దీంతో చర్మం అందంగా ఉంటుంది ఇబ్బంది కూడా లేకుండా ఉంటుంది. రోజంతా మనం వివిధ పనులు చేస్తూ ఉంటాము. అయితే ఇలా పనులు చేయడం వల్ల దుమ్ము ధూళి వంటివి తగులుతూనే ఉంటాయి. ముఖ్యంగా నడవడం వల్ల కళ్ళల్లో మట్టి ఎక్కువ చేరిపోతుంది. పాదాలని సాధారణంగా మనం సబ్బుతో రుద్దితే మట్టి పోదు. అందుకనే చక్కగా గోరువెచ్చని నీళ్ళు తీసుకుని దానిలో పాదాలు ఉంచడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చు. ఆ పద్ధతి గురించి చూస్తే... గోరు వెచ్చని నీళ్ళు తీసుకుని అందులో కొంచెం ఎప్సం సాల్ట్ వేయండి.ఆ తర్వాత కొద్దిసేపు పాదాలని అందులో నాననివ్వండి. ఇది చక్కటి ప్రయోజనాన్ని ఇస్తుంది. పూర్వ కాలం నుండి కూడా ఈ పద్ధతిని చాలా మంది అనుసరిస్తున్నారు. పాదాలలో చేరే దుమ్ము ధూళి వంటి వాటిని ఇది తొలగిస్తుంది. అలానే మజిల్స్‌ని కూడా ఇది సాఫ్ట్‌గా ఉంచుతుంది. కనుక ఈ విధంగా కూడా రెగ్యులర్‌గా మీరు ఫాలో అవ్వండి. దీనితో కూడా మీరు చక్కటి ప్రయోజనాలు పొందవచ్చు. ఎక్కువ సేపు కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్ ఫోన్స్ స్క్రీన్స్ ముందు గడపడం వల్ల కళ్ళు నొప్పి పుడతాయి. అది కాకుండా డార్క్ సర్కిల్స్, నిద్రలేక పోవడం లాంటి ఇబ్బందులు కూడా ఉంటాయి. కనుక కంటికి మసాజ్ చాలా అవసరం. కూలింగ్ ఐ ఆర్బిట్ ఐ మసాజర్ సహాయంతో మీరు కంటి సమస్యలను తొలగించొచ్చు. డార్క్ సర్కిల్స్ వంటివి కూడా పోతాయి. ఇలా రెగ్యులర్‌గా ఈ ప్రాసెస్‌ని ఫాలో అవ్వండి. సహజ సిద్ధమైన పదార్థాలతో టీ తీసుకుంటే ఎంతో రిలీఫ్‌గా ఉంటుంది. ముఖ్యంగా అశ్వగంధ, లెమన్ గ్రాస్, చమోలి టీ, మింట్ మంచి ఫలితాలను ఇస్తాయి. అనారోగ్య సమస్యలని తరిమికొట్టడానికి అజీర్తి సమస్యను పోగొట్టడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. కనుక ప్రతి రోజూ ఈ విధంగా ఫాలో అయితే తప్పకుండా ఆరోగ్యం మరింత బాగుంటుంది. అయితే ఈ టీల వలన ఎలాంటి ప్రయోజనాలని మనం పొందొచ్చు అనేది కూడా తెలుసుకుందాం. ఆయుర్వేద గుణాలు వుండే ఈ టీలని తాగడం వల్ల ఒత్తిడి దూరం అయ్యిపోయి ఎంతో రిలాక్స్ గా ఉంటుంది. అంతే కాకుండా జ్వరం, జలుబు, ఫ్లూ వంటివి ఉన్నప్పుడు వీటిని కనుక తీసుకుంటే అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. పిసిఓఎస్, పీసిఓడి సమస్యని కూడా ఈ టీలతో తగ్గించుకోవచ్చు. ఇక చమోలీ టీ గురించి చూస్తే.. ఈ టీ తాగడం వలన అదిరే లాభాలు కలుగుతాయి. అలానే ఎంతో రిలాక్స్‌గా ఉంటుంది. రోగ నిరోధక శక్తిని కూడా పెంపొందిస్తాయి. మూడ్ స్వింగ్స్‌ని కంట్రోల్ చేస్తుంది. పీసీఓస్, పీసీఓడీ తో బాధపడే మహిళలు చమోలి టీ తాగితే చక్కటి రిలీఫ్ ఉంటుంది. అదే విధంగా ఇది యాంగ్జైటీని కూడా దూరం చేస్తుంది. లావెండర్ కూడా చక్కటి లాభాల్ని ఇస్తుంది.

## మీ క్రెడిట్ కార్డ్ బిల్ చెల్లించినా..సిబిల్ స్కోర్ తగ్గుతుందా, ఇలా చేయండి




ప్రస్తుతం అనేక మంది ఉద్యోగులు కూడా క్రెడిట్ కార్డ్ వినియోగిస్తుంటారు. ఏది కొనుగోలు చేయాలన్నా, షాపింగ్ చేయాలన్నా కూడా క్రెడిట్ కార్డ్ తెగ వాడేస్తుంటారు. కానీ నెల చివరకు వచ్చే బిల్లులను చూసి షాక్ అవుతుంటారు. ఆ క్రమంలో ఆయా బిల్లులను సమయానికి చెల్లించుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ ఆలస్యం చేస్తే మాత్రం ఆ మొత్తంపై వడ్డీల మీద వడ్డీ పడుతుంది. ఆ క్రమంలో మీరు చెల్లించడం విషయంలో మరికొన్ని నెలలు ఆలస్యం చేస్తే ఆ మొత్తం ఇంకా పెరిగే ఛాన్స్ ఉంటుంది. ఇలాంటి సందర్భాలలో అనేక మంది కూడా పెరిగిన బిల్లులు చెల్లించలేక సెటిల్ మెంట్ కోసం ఆసక్తి చూపిస్తారు. అయితే సెటిల్ మెంట్ చేసుకునే విషయంలో మాత్రం ఓ సారి ఆలోచించాలని నిపుణులు చెబుతుంటారు. రుణ గ్రహీత ఏకమొత్త రుణ పరిష్కారానికి అంగీకరించకూడదు. ఎందుకంటే ఆ మొత్తంలో కొంత భాగాన్ని మాత్రమే మాఫీ చేసి, మిగతా మొత్తాన్ని కట్టాలని చెబుతారు. మీరు దానికి ఒప్పుకుని పాటిస్తే, ఇది మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఈ నిర్ణయం మీకు అప్పుల నుంచి విముక్తి కలిగించవచ్చు. కానీ మీ క్రెడిట్ నివేదికలో మాత్రం 'సెటిల్డ్' అనే గుర్తు ఎల్లప్పుడూ కనిపిస్తుంది. ఇది మీకు దీర్ఘకాలంలో క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం కనిపిస్తుంది. ఆ క్రమంలో మీరు ఏదైనా లోన్ తీసుకోవాలన్నా కూడా కష్టమవుతుంది. క్రెడిట్ స్కోరు సరిగా లేకపోవడం వల్ల మీకు కొత్త రుణం లభించదు. రుణం చెల్లించడంలో విఫలమైన చాలా సంవత్సరాల తర్వాత కూడా, రుణం చాలా ఎక్కువ వడ్డీ రేటుకు లభిస్తుంది. ఒకవేళ మీరు భవిష్యత్తులో ఎలాంటి లోన్స్ అవసరం లేదనుకున్న వారు సెటిల్ మెంట్ చేసుకోవచ్చు. కానీ పలు సందర్భాలలో క్రెడిట్ కార్డ్ లేదా లోన్ సెటిల్ మెంట్ల విషయంలో మొత్తం చెల్లింపులు చేసినా కూడా మీ సిబిల్ స్కోర్ తగ్గే అవకాశం ఉంటుంది. ఇలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే పలు బ్యాంకులు లేదా ఆయా సంస్థలు ఆయా బిల్లులపై జరిమానాలు కట్టలేదని, మొత్తం చెల్లించలేదని రిమార్క్ చూపించి రిపోర్ట్ పంపిస్తారు. అది కూడా మీ క్రిడెట్ స్కోరుపై ప్రభావం చూపిస్తుంది. కాబట్టి వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఆ క్రమంలో చెల్లింపు చేసిన బిల్లు పత్రాలతో పాటు పూర్తి సమాచారాన్ని సిబిల్ కేంద్రానికి లేదా ఆర్బీఐ సంబంధిత కస్టమర్ కేర్‌కు ఫిర్యాదు చేయాలి. అలా చేయడం ద్వారా మీ సిబిల్ స్కోర్ పెంచుకోవచ్చు.

## ఇన్వెస్టర్లకు శుభవార్త.. త్వరలో అమెజాన్ ఐపీఓ కూడా..

ఇన్వెస్టర్లకు గుడ్ న్యూస్ రాబోతుంది. ఎందుకంటే అమెరికాకు చెందిన ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అమెజాన్ కూడా ఇండియాలో తన భారతీయ విభాగాన్ని సపరేట్ చేసి స్టాక్ మార్కెట్లో ఐపీఓకు రావాలని చూస్తోంది. ఈ అంశంపై ఇప్పటికే కంపెనీ వర్గాలు చర్చలు ప్రారంభించినట్లు తెలిసింది. ఈ క్రమంలో అమెజాన్ తన వాల్ స్ట్రీట్ బ్యాంకింగ్ భాగస్వామి జేపీ మోర్గాన్‌తోపాటు భారతదేశంలోని పెట్టుబడి బ్యాంకులతో చర్చలు ప్రారంభించిందని ఓ నివేదిక తెలిపింది. ఈ నేపథ్యంలో గత వారం అమెజాన్ ఇండియా దీని కోసం 8 నుంచి 10 పెట్టుబడి బ్యాంకులను ఆహ్వానించింది. భారత నిబంధనల ప్రకారం, దేశీయ కంపెనీలు మాత్రమే ఇన్వెంటరీ ఆధారిత ఇ-కామర్స్ మోడల్ కింద పని చేస్తాయి. తద్వారా వేగవంతమైన డెలివరీలు, షిప్పింగ్ ఖర్చులను తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుంది. అయితే, విదేశీ సంస్థలు కొనుగోలుదారులు, విక్రేతల మధ్య మధ్యవర్తిగా పనిచేసే మార్కెట్ ప్లేస్ మోడల్ విధానాన్ని అనుసరించాలి. ఈ నియంత్రణ అంతరం చాలా కాలంగా అమెజాన్‌కు సవాలుగా మారింది. మరోవైపు ఫ్లిప్‌కార్ట్, రిలయన్స్ జియోమార్ట్ వంటి స్వదేశీ కంపెనీలతో సమర్థవంతంగా పోటీ పడే సామర్థ్యాన్ని పరిమితం చేస్తుంది. ఈ నిర్ణయం ద్వారా అమెజాన్ ప్రధానంగా స్థానిక డేటా అవసరాలు, భారతదేశంలో ప్రత్యక్ష జాబితాను నిర్వహించగల సామర్థ్యాన్ని కల్గి




ఉంటుందని నివేదిక తెలిపింది. ఈ క్రమంలో మార్కెట్లో ఖర్చులు తగ్గిపోయి, వ్యాపారం పెరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటికే భారతదేశంలో ఈ-కామర్స్ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇంటర్నెట్ వ్యాప్తి, డిజిటల్ చెల్లింపు పరిష్కారాలు పెరుగుతున్నాయి. దీంతో ఈ పరిశ్రమ 2030 నాటికి 350 బిలియన్ డాలర్లకు చేరుకుం టుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో ఈ విభాగంలో అపారమైన వృద్ధి అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో భారతదేశంలో తన వ్యాపారాన్ని విస్తరించడానికి అమెజాన్ వ్యూహాత్మక చర్యలు తీసుకుంటోంది. కంపెనీ ఇటీవల బెంగళూరులో తన క్విక్-కామర్స్ సర్వీస్ అమెజాన్ నౌను ప్రారంభించింది.

## ఎమ్మెల్యే డా.చదలవాడ ను ఘనంగా ఆహ్వానించిన టీడీపీ కూటమి నాయకులు కార్యకర్తలు



**నరసరావుపేట, విశ్వం వాయిస్ న్యూస్:** నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు మరియు వారి సతీమణి శ్రీమతి చదలవాడ సుధారాజేశ్వరి అమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి వస్తున్న సందర్భంగా టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు ఘనంగా నియోజకవర్గనికి ఆహ్వానిచారు కారు మరియు బైక్ ర్యాలీ నిర్వహించారు మార్గం మధ్యలో అన్న ఎన్టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూల మాలలు వేశారు బాణాసంచాను కాల్చారు మహిళలు హారతులు ఇచ్చారు దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు యువత సందడిగా ప్రోక్లైన్లపై నిల్చుని వినూత్న రీతిలో ఆహ్వానించారు తమ ప్రియతమ నేత నియోజకవర్గంలోకి రావడన్ని కొలహల వాతావరణాన్ని ఏర్పరిచారు.

## యర్రం పిచ్చమ్మ పార్దేవదేహానికి నివాళులర్పించిన డాక్టర్ గజ్జల




**సత్తెనపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** రాజ్యసభ సభ్యులు మాజీ టీటీడీ చైర్మన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై వి సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ అనారోగ్య కారణంగా పరమపదించారు. సమాచారం తెలుసుకున్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి మరియు వారి తండ్రి గారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి ఒంగోలులోని పిచ్చమ్మ నివాసానికి వెళ్లి వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తెనపల్లి నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెట్రోల్ బంకులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**డిసిపిసి సభ్యుడు గొట్టిముక్కల - నగరంలోని పలు పెట్రోలు బంకుల్లో తనిఖీలు**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా తూనికలు కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోల్లర్ శామ్యూల్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని పలు పెట్రోలు బంకుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యుడు గొట్టి ముక్కల అనంతరావు పాల్గొని మాట్లాడుతూ పెట్రోల్ బ్యాంకులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. వినియోగదారులకు త్రాగునీరు, మరుగుదొడ్డి, గాలి, ఫస్ట్ ఎయిడ్ కిట్ లు ఉచితంగా అందించాలని తెలిపారు. పెట్రోల్, డీజిల్ ధరలు, డెన్సిటీ మరియు కొలత పరిశీలించు కోవాలని వినియోగదారులకు సూచించారు. సేవల్లో, నాణ్య తలో లోపాలుంటే కంపెనీ సేల్స్ ఆఫీసర్ కు లేదా జిల్లా సివిల్ సప్లై అధికారి లేదా లీగల్ మెట్రాలజీ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేయాలన్నారు. మోసపోయిన వారు వినియోగదారుల కమిషన్ లో ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ అధికారులు, పెట్రోల్ బంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొబైల్ టెక్నీషియన్స్ ఆత్మీయ ఇఫ్తార్ విందు

**- మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు - ముఖ్య అతిథిగా హాజరైన రఫిక్**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మతసామరస్యానికి ఇఫ్తార్ విందులు దోహదపడ తాయని వక్తలు పేర్కొన్నారు. రాజమండ్రి మొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ ఇఫ్తార్ విందు జరిగింది. ముఖ్య అతిథిగా జె.ఐ.హెచ్. ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు ఎండి రఫిక్ హాజరయ్యారు. కార్యక్రమంలో మొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్, కార్యదర్శి హేమంత్, గౌరవ సలహాదారు ఆరీఫ్ పాల్గొన్నారు. రాజమండ్రి మొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖలీల్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని, పేదలకు దానధర్మాలు చేసి వారు కూడా పండుగ చేసుకోవాలనే సదుద్దేశంతో రంజాన్ ఉపవాసాలు చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. పేదల పెదవుల మీద చిరునవ్వు, వారి ముఖాల్లో వెలుగులు నింపాలని రంజాన్ మాసమంతా ఉపవాసదీక్షలో ఉండే ముస్లిం సోదరులు రంజాన్ ప్రార్థనలు చేస్తుంటారని పేర్కొన్నారు.

## భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల 94వ వర్ధంతి సభలను జయప్రదం చేయండి

**- పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్. కిరణ్ కుమార్**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక రాజమండ్రి ఎస్.టి పోస్ట్ మెట్రిక్ కాలేజ్ హాస్టల్ నందు పి డి ఎస్ యు జాతీయ కార్యవర్గం పిలుపులో భాగం గా కామ్రేడ్ .భగత్ సింగ్ ,రాజ్‌గురు సుఖ్‌దేవ్ ల 94వ వర్ధంతి సభలు పోస్టర్లు మంగళవారం అవిస్కరణ చేయడం జరిగింది .దీనిలో ముందుగా పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. కిరణ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు యువతకు స్ఫూర్తి ప్రదాతలు అయిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల 94 వ వర్ధంతి సభలు, సదస్సులు, కాగడల ప్రదర్శనలు ,కొవ్వొత్తుల ర్యాలీ లూ వినుత్న కార్యక్రమాలను జయప్రదం చేయాలని తెలిపారు. మార్చి 23న దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయస్కులు నూనూగు మీసాల వీరులు పుగబాంబులతో బ్రిటిష్ పార్లమెంట్ ని భయపెట్టిన ధీరులు, ఊరికయ్యను ముద్దాడిన వీరులు అయిన భగత్ సింగ్ , రాజ్ గురు,సుఖదేవుల 94వ వర్ధంతి మీ పురస్కరించుకొని జిల్లా లో పలు చోట్ల వారి ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రతిపూని సభలు,నాటికలు, ర్యాలీ లు వంటివి నిర్వహిస్తున్నామని యువత ఈ కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిస్తున్నామన్నారు. దేశం కోసం చిన్న వయస్సులోనే దేశభక్తిని గుండెనిండా నింపుకొని రవి అస్తమించని సామ్రాజ్యమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి న ధీరులు అన్నారు. వీరి త్యాగాలను నేటి యువత గుర్తించి ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

వారి త్యాగాల స్ఫూర్తితో కడప ఉక్కుని,విశాఖ వుక్కు ఫ్యాక్టరీ ని,ఆంధ్ర ప్రదేశ్ ని కాపాడు కుంటామని అందరికి అందుబాటులో విద్య - ఉపాధి- వైద్యం కోసం పోరాడతామనీ విద్యా ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ కాశాయి కరణకు, అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమనలకు వ్యతిరేకం గా పోరాడాలన్నారు. కార్యక్రమంలో పి డి ఎస్ యు ఉపాధ్యక్షులు కె.భాను ప్రసాద్ నగర కార్యదర్శి దినేష్, నాయకులు మణికంఠ సంతోష్, వంశీ, అప్పారావురెడ్డి, సోముశేఖర్ రెడ్డి,బాలు దొర, చంద్ర శేఖర్ రెడ్డి, రోహిత్ కుమార్ ఇతరులు పాల్గొన్నారు .

## మహిళలకు గుండె ధైర్యం లాంటి దిశను కావాలనే తీసేసారు

- ఎన్నో హామీలు ఇచ్చారు .. ఒక్కటైనా అమలు చేశారా ?
- పసిపిల్లలపైకామెంట్లు చేస్తున్న ఎమ్మెల్యేపై చర్య తీసుకోవాలి
- మహిళలంటే టిడిపికి గౌరవం లేదు
- వైఎస్ఆర్సీపీ నాయకురాలు మార్తి లక్ష్మి



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: మహిళల రక్షణ భరోసా కల్పిస్తూ, జగనన్న తీసుకొచ్చిన దిశ యాప్ పేరు మార్చేసి శక్తి యాప్ తెచ్చిన కూటమి ప్రభుత్వానికి మహిళ లంటే ఏమాత్రం గౌరవం లేదని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ మహిళ విభాగ అధ్యక్షురాలు మార్తి లక్ష్మి విమర్శించారు. దిశ యాప్ ద్వారా ఒక కాల్ చేస్తే పరుగెత్తుకొచ్చి ,రక్షణ ఇస్తారనే నమ్మకం ఉండేదని ఆమె పేర్కొన్నారు. స్థానిక మార్గాని ఎస్టేట్ లోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ దిశ యాప్ వలన జగనన్నకు మంచి పేరు వస్తోందన్న ఉద్దేశ్యంతో పేరు మార్చేసి శక్తి యాప్ అంటున్నారని విమర్శించారు. దిశ యాప్ పెట్టి మొబైల్ ఫోన్ చేతితో ఊపేస్తే మహిళలకు రక్షణ వచ్చేసినట్టా అని హోమ్ మంత్రి అనిత వ్యాఖ్యానించడం శోచనీయమని మార్తి లక్ష్మి విమర్శించారు. మరి పేరు మార్చి శక్తి యాప్ గా పెట్టినపుడు చంద్రబాబు కూడా మొబైల్ ఫోన్ అటూ ఇటూ ఊపారు కదామరి వెంటనే మహిళలకు రక్షణ వచ్చిందా అని ఆమె ప్రశ్నించారు. తిరుపతిలో ముగ్గురు అమ్మాయిలను కిడ్నాప్ జరిగితే మీ యాప్ ఎక్కడికి వెళ్లిందని మార్తిలక్ష్మి నిలదీశారు. అంతకుముందు పిఠాపురంలో ఓ మహిళపై అత్యాచారం జరిగితే మీ యాప్ ఏమైందని, నిద్రపోయిందా అని ఆమె ప్రశ్నించారు. అలాగే హోమ్ మంత్రి నియోజకవర్గంలోనే ఓ మహిళను కిడ్నాప్ చేసి తీసుకుపోయిన ఘటన ఇప్పటికీ ఏమైందో కూడా తెలీలేదన్నారు. దిశ యాప్ పేరు మార్చి శక్తి యాప్ పెట్టేముందు కనీసం మహిళల రక్షణ గురించి ఆలోచించారా అని ఆమె నిలదీశారు. జగన్మోహన్ రెడ్డిని విమర్శించడానికి టీడీపీ వాళ్ళు సరిపోరన్నారు. జగన్ పెట్టిన దిశ యాప్ మహిళలకు గుండె దిర్యంగా ఉండేదని మార్తి లక్ష్మి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతోందని, ఈ కాలంలో ఇది చేసాం అని చెప్పుకోడానికి ఏముందని ఆమె ప్రశ్నించారు. యాప్ పెట్టేసి నిద్రపోయారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికీ దిశ యాప్ వలన రక్షణ కల్పిస్తోందని ఆమె పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి చెప్పిన ప్రతిపనీ చేసారని, హామీలు అన్నీ నెరవేర్చారని మార్తి లక్ష్మి పేర్కొన్నారు. మరి అధికారం కోసం ఎన్నో హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఒక్క హామీ అయినా నెరవేర్చిందా అని ఆమె నిలదీశారు. కూటమిలో ఉన్నవాళ్లు మీలో మీరు కొట్టుకోడానికే సమయం సరిపోతుందని ఆమె ఆరోపించారు. ఇక ప్రజలకు ఏమిచేస్తారని ఆమె ప్రశ్నించారు. మహిళలంటే టీడీపీ వాళ్లకు ఏమాత్రం గౌరవం లేదని, నాకు కొడుకు ఉన్నాడు, నీకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు అంటూ చివరకు పసిపిల్లలనుద్దేశించి కూడా సిటీ ఎమ్మెల్యే కామెంట్లు చేయడం దారుణమని, పైగా మేము పరిధి దాటితే అని కూడా మాట్లాడ్డం వింతగా ఉందని అన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేసారు. పరిధి దాటగలమని మేమూ అనగలమని, అయితే మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి నేర్పిన విధానంలో గౌరవంగా వెళ్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మధ్యలో మజ్జి నూకరత్నం,వి.కృష్ణవేణి,మార్గాని సుశీల, అనురాధ, సత్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డల ఆరోగ్యపరిరక్షణ రామకృష్ణ మిషన్ సేవలు అద్వితీయం

**- ఇన్ఫోసిస్ కు కృతజ్ఞతలు.**



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** తల్లి బిడ్డల సంరక్షణ పథకంలో భాగంగా రాజమహేంద్రవరం రామకృష్ణ మిషన్ సేవలు అద్వితీయమని సర్పంచులు కర్రి లక్ష్మీసరోజ గణేష్, రొంగల దేవిక శ్రీనివాస్, బదిరెడ్డి అప్పన్న దొర కొనియాడారు. అదేవిధంగా గర్భిణీల పౌష్టిక ఆహారానికి సహకరిస్తున్న ఇన్ఫోసిస్ సంస్థకు పలు గ్రామాల సర్పంచులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జ్ఞానసుందర్ ఆధ్వర్యంలో రామకృష్ణ మిషన్ సౌజన్యంతో గర్భిణీలకు,బాలింతలకు డాక్టర్ అనురాధ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మణికంఠ చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా స్వామి రఘువీరానందజి మాట్లాడుతూ రాజమహేంద్ర రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం పరిధిలోని 11 అర్బన్ ప్రాథమిక వైద్య కేంద్రాలు, కొవ్వూరు, సీతానగరం, పెద్ద గద్దాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను తల్లి బిడ్డల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య పరీక్షలు, మందులు అందజేస్తున్నమన్నారు.

అదేవిధంగా ఇన్ఫోసిస్ వారి సౌజన్యంతో గర్భిణీలకు మంచి పౌష్టికాహారాన్ని అందచేస్తున్నామన్నారు. కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు200 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత మందులతో పాటు పౌష్టికాహార కిట్లను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనురాధ, డాక్టర్ మణికంఠ, కె.వి ప్రసాద్, బిఆర్ఎస్ శ్రీకాంత్, ఎల్ఎస్జిబి రాజు, ఉమా పార్వతీశం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆదిత్య విద్యార్థులతో సునీతా విలియమ్స్ కు ఆహ్వానం పలుకుతూ ర్యాలీ!






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్. మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు 120 మంది అంతరిక్ష వ్యోమగామి సునీత విలియమ్స్ రాకకు స్వాగతం పలుకుతూ ఆమె విజయానికి అభినందనలు చెబుతూ ర్యాలీ చేయడం జరిగింది. ఈ ర్యాలీని ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కే ఎన్ రెహమాన్ ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ పై నుండి రామాలయం మీదుగా మరల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల కు చేరడం జరిగింది. ఈ ర్యాలీలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల వాలంటీర్స్ వెల్కమ్ బ్యాక్ సునీత విలియమ్స్ ఏ స్టార్ హూ రీచెస్ బియాండ్ ది స్టార్స్, డేరింగ్ టు డ్రీమ్ షోయింగ్ టు సక్సెస్,వెల్కమ్ హోమ్, సునీత విలియమ్స్, ఇన్స్పైరింగ్ జనరేషన్ కాంఖ రింగ్ స్పేస్, వెల్కమ్ బ్యాక్ అవర్ షీరో, ఫ్రమ్ ఎర్త్ టు స్పేస్ అండ్ బ్యాక్- యువర్ జర్నీ ఇన్స్పైర్స్ మిలియన్స్, సునీత విలియమ్స్ సింబల్ ఆఫ్ కరేజ్ డెటర్మినేషన్ అండ్ లిమిట్ లె స్ పోసిబిలిటీస్, %జూ%టచ్చింగ్ ద స్టార్స్ ఇన్స్పైరింగ్ ద వరల్డ్,-వెల్కమ్ హోమ్ సునీత, బి యాం డ్ గ్రావిటీ బి యాండ్ లిమిట్స్ సునీత విలియమ్స్ యు మేకజ్ ప్రౌడ్, బ్యాక్ ఆన్ ఎర్త్ ,బట్ ఫరెవర్ ఏమాంగ్ ది స్టార్స్ వెల్కమ్ హోమ్ సునీత, వంటి నినాదాలు మిన్నుముట్టగా ఎంతో ఉత్సాహంగా ఉరకలేస్తూ ఈ ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు , డాక్టర్ బి హెచ్.వి .రమాదేవి, కె .మహేశ్వరి, పోలుకొండ సాయి లతోపాటు లెక్చరర్ %శీ%శిరీష, మహిళా రక్షక టీం ఇన్చార్జి. యం.మాతృ,కె .ఉదయభాను , ఆర్ .భవ్య మాధురి ,టి .సత్య గౌరీ ,ఐ. బాలకృష్ణ పాల్గొన్నారు. డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి తదితర ప్రిన్సిపాల్స్ సునీత విలియమ్స్ రాకకు చేసిన ర్యాలీని చూసి వాలంటీర్ల ను అభినందించారు.

## కోరుకొండ బెల్ట్ షాపులపై పోలీసులు దాడి

**-నాలుగువేల రూపాయల బాటిల్స్ స్వాధీనం**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న కిళ్ళికొట్టులో పోలీసులు దాడి చేసి నాలుగు వేలరూపాయలు పైబడి విలువచేసే మద్యం బాట్లను స్వాధీనం చేసుకున్నట్లు కోరుకొండ ఎస్సై శ్యాంసుందర్ అన్నారు. మంగళవారం రాజమహేంద్రవరం ఉత్తర మండల డిఎస్పి వై శ్రీకాంత్, నార్త్ జోన్ స్పెషల్ సిబ్బందితో కోరుకొండ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న కిళ్ళి కొట్టులో తనిఖీ చేయగా కోడినాగుల రాజబాబు మద్యం విక్రయిస్తుండగా పట్టుపడ్డాడని, రాజబాబుపై కేసునమోదు చేసి,కోర్టుకు హాజరపరచగా 14రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారని కోరుకొండ ఎస్సై శ్యాంసుందర్ అన్నారు. కోరుకొండ మండలంలోని పలు గ్రామాల్లో యదేచ్చగా మద్యం విక్రయాలు సాగుతున్నాయి. అదేవిధంగా పలు గ్రామాల్లో నాటుసారా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఎక్సైజ్ శాఖ అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ప్రజల్లో పలు అనుమానాలకు తావిస్తోంది. దీనికి తోడు లూజు అమ్మకాలు కూడా జరుగుతున్నట్లు మందుబాబులు వాపోతున్నారు. ఏది ఏమైనా గ్రామాల్లో బెల్ట్ షాప్ లు, నాటు సారా విక్రాలు నివారించడంలో ఎక్సైజ్ శాఖ నిర్వీర్యం అయ్యిందని ప్రజలు బహిరంగ ఆరోపిస్తున్నారు.



## ప్రతి ఒక్క నిర్వాసితుడికి న్యాయం జరుగుతుంది

### ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ ఐఎఎస్

**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలో కూనవరం గ్రామం కు చెందిన పోలవరం నిర్వాసితుల పిడిఎఫ్ నుండి దరఖాస్తులను విఆర్ పురం మండలం రెవెన్యూ కార్యాలయం నందు 18.3.2025 వ తేదీనమధ్యాహ్నం 12 గం నుండి సాయంత్రం 5.30 గం వరకు వి ఆర్ పురం మండలం తహసీల్దార్ ఆఫీసులో శ్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ , చింతూరు వారు ఫేస్ 2 గ్రామాల వి ఆర్ పురం మండలం, కూనవరం మండలం ల పోలవరం నిర్వసితులు పిడిఎఫ్స నుండి దరఖాస్తులుతీసుకోవడం జరిగినది. వి ఆర్ పురం మండలం లో పిడిఎఫ్స నుండి 510 దరఖాస్తులు, కూనవరం మండలం పిడిఎఫ్స నుండి 503 దరఖాస్తు లు తీసుకొనుట జరిగినది.ప్రతి ఒక్కపిడిఎఫ్ కు ప్రాజెక్ట్ అధికారి వారు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రతి పిడిఎఫ్ సమస్య స్వయంగా తెలుసుకుని సవివరం గా తెలియచేయుట జరిగినది. ప్రతి పిడిఎఫ్ కు పోలవరం పరిహారం లో న్యాయం చేయుట జరుగుతుందని భరోసా ఇవ్వడం జరిగినది.

## 20న శ్రీ రామనారాయణం ఏకాదశ వార్షికోత్సవం




**విజయనగరం, విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీ రామనారాయణం పుణ్యక్షేత్రంలో ఏకాదశ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించనున్నామని ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ తెలిపారు .20వ తేదీ ఉదయం 5 గంటల 30 నిమిషాల కు సుప్రభాత సేవ, 6 గంటలకు కు ప్రాతఃకాల అర్చన, సర్వ మూలమూర్తులకు, ఉత్సవ మూర్తులకు అష్ట కలశ స్నపన, 10 గంటలకు వర్ష వర్ధన హెూమం, నవగ్రహ మఖం, నవగ్రహ హెూమం. ప్రసాద వితరణ జరుగుతాయన్నారు.సాయంత్రం ఐదు గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వైకుంఠ నారాయణ స్వామి వారికి మరియు శ్రీ సీతాకోదండరామస్వామి వారికి అత్యంత వైభవంగా ఏకాదశ వార్షిక కళ్యాణోత్సవములు వైఖానసాగమానుసారముగా నిర్వహిస్తామని అన్నారు. భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు






# అసంపూర్తిగా ఉన్న ఇళ్లకు అదనపు ఆర్థిక సహాయం

**-కోరుకొండ మండలంలో 89 మంది లబ్దిదారులు అంగీకారం.**

**-ఎస్సి,బిసిలకు 50వేలు,ఎస్టిలకు 75వేలు ఆర్థిక సహాయం.**

**-హౌసింగ్ ఏ ఈ కే. వెంకటేశ్వర రావు.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర -2047 విజన్ సాకారంలో భాగముగా 2029 నాటికి " అందరికీ ఇల్లు " కార్యక్రమంలో ఎస్సి,బిసి 50వేలు,ఎస్టిలకు 75వేలు అదనపు ఆర్థిక సహాయం అందించనున్నట్లు హౌసింగ్ సహాయ ఇంజనీర్ కే వెంకటేశ్వరరావు తెలిపారు.మంగళవారం కోరుకొండ మండలం పరిధిలో గాడాల గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్ల లబ్దిదారులను కలిసి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏఈ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోరుకొండ మండలంలో 517మంది గృహ లబ్దిదారులు ఇంటి నిర్మాణం చేపట్టవలసి ఉందన్నారు. వారికి ప్రభుత్వం అదనంగా అందిస్తున్న ఆర్థికసహాయం గురించి అవగాహన కల్పించారు. మండలంలో 517మంది లబ్దిదారులకు ఇప్పటి వరకూ 123 మందికి సమాచారం అందించి,వారిలో 120మందిని నేరుగా కలవడం జరిగిందన్నారు. వారిలో ఇంటి నిర్మాణం కోసం 89 మంది లబ్దిదారులు గృహ నిర్మాణం కోసం ఆసక్తి చూపినట్లు తెలిపారు. మే నెలాఖరు నాటికి ఇంటి నిర్మాణం పూర్తి చేసేలా అవగాహనా కల్పించారు.స్వర్ణాంధ్ర -2047 విజన్ సాకారంలో భాగముగా 2029 నాటికి 'అందరికీ ఇల్లు " ఏర్పరచాలనే దృఢనిశ్చయంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కలక్టర్ ప్రశాంతి తెలిపారు.మే నెలాఖరుకి జిల్లావ్యాప్తంగా 21,584 మంది లబ్దిదారులు ఉండగా,ఈ ఏడాది మేనెలాఖరు నాటికి 6 వేల గృహ నిర్మాణాల లక్ష్యాన్నికి ఇప్పటి వరకు 3,950 మందిని కలవగా 3,147మంది ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వము అందిస్తున్న లక్షా ఎనభై వేలకి అదనంగా మరికొంత ఇచ్చి తమ సొంత ఇంటి కల సాకారం చెయ్యడం పట్ల గాడాలకి చెందిన ఎస్సి లబ్దిదారులు పైడిమల్ల రత్నం , పైడిమల్ల ధనరాజులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ మండలం లో సీతానగరం, కోరుకొండ మండలాల్లో ఉన్న ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, విఓఏ లకు వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులు, కూరగాయలు, పండించేందుకు మెలుకువలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అగ్రికల్చర్,డిఆర్ డి ఏ,అధికారులు రైతులు పండించే పంటలు వాటి దిగుబడి పై వారి అనుభవాలు తెలియజేసారు. అనంతరం అగ్రికల్చర్ ఉన్నతాధికారులు ప్రకృతి వ్యవసాయం రకరకాల పంటలు, వాటికి వాడే సహజ సిద్దంగా తయారు చేసిన ఎరువులు, క్రిమిసంహారక పిచికారి లు, గోమూత్రం, వర్మికంపోస్టు,ఆవు పేడ,వేపపొడరు, వంటి నేచురల్ పద్దతులను ఉపయోగించి ప్రజలు ఆరోగ్యం కోసం కల్తీ లేని మేలుచేసే పంటలు పండించి ప్రజా క్షేమం కోసం ఎరువులు, పురుగు మందులు వాడటం తగ్గించాలని, అందరూ ఆరోగ్యం గా వుండాలంటే ప్రకృతి వ్యవసాయం మేలని ఆ విధంగా ప్రక్క రైతులును ప్రోత్సాహించాలన్నారు. తదుపరి ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ముగ్గురు పురుష రైతులు, ఒక మహిళా రైతు (సీతానగరం మహిళా సమాఖ్య కంప్యూటర్ ఆపరేటర్) లకు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.

## వైద్య విద్యార్థులు కష్టపడి చదివి వైద్యులుగా

# అంకితభావంతో ప్రజలకు సేవ చేయ్యాలి

- వైద్య విద్యార్థులు పట్టుదలతో చదవాలి
- వైద్య వృత్తి సేవాభావంతో ముడిపడి ఉంది
- జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వైద్య విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, వైద్య వృత్తి సేవాభావంతో ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక మెడికల్ కాలేజీలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని ,జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ గత సంవత్సరం వైద్య విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించడం శుభ పరిణామం అని తెలిపారు. వైద్య విద్యార్థులు కష్టపడి చదువుకొని వైద్యులుగా అయిన తరువాత అంకితభావంతో, ప్రజలకు సేవ చేయాలని తెలిపారు.వైద్య వృత్తి నోబెల్ ప్రొఫెషన్ అని కలక్టర్ కొనియాడారు. వైద్య విద్యార్థులు కష్టపడి చదువుకుంటూ బాధ్యతలు తెలుసుకుంటూ వైద్య సేవలు అందించేందుకు నైపుణ్యం పెంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా "సౌభాగ్య రక్త మిత్ర" లోగోను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఒకరు రక్తాన్ని దానం చేయడం వల్ల ముగ్గురికి ప్రాణ దానం చేయవచ్చని తెలిపారు. వైద్యా ధికారులు, వైద్య విద్యార్థులచే రక్తదాన ప్రతిజ్ఞ చేయించారు. సౌభాగ్య రక్త మిత్ర అభివృద్ధి చెంది ప్రజలకు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని తెలిపారు.సేవలు అందించాలని తెలిపారు. వైద్య విద్యార్థులు మంచి మంచి వై ద్యాధికారులగా తయారయ్యి ప్రజలకు సేవ చేయాలని సూ చించారు.స్పోర్ట్స్ వీక్ లో క్రీడల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మె డికల్ కాలేజ్, ప్రిన్సిపల్, అడిషనల్ డీఎంఈ డాక్టర్ బి.సౌభాగ్య లక్ష్మి, జి జి హెచ్ ప్రభుత్వ ఆస్పటల్ సూపరింటెండెం ట్, డాక్టర్ ఎం. సూర్య ప్రభ, వైస్ ప్రిన్సిపల్, కే. శివప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ కే సూర్యా రావు,అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.వి దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ టీం,డాక్టర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా బిసి సంక్షేమ సంఘం బలోపేతం

- 26 జిల్లాల్లో నూతన కమిటీలు ఏర్పాటు
- రాష్ట ఉపాధ్యక్షునిగా నామగిరి బాబ్జి నియామకం
- రాష్ట ఇన్‌ఛార్జి నూకాలమ్మ, అధ్యక్షులు నాగేశ్వరావులు వెల్లడి
- బిసిల అభ్యన్నతికి పాటుపడతా - నామగిరి బాబ్జి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా బిసి సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నూతన కమిటీలను ఏర్పాటుచేస్తున్నామని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఇన్‌ఛార్జి వెలగల నూకాలమ్మ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరరావులు వెల్లడించారు. స్థానిక దానవాయిపేటలోని ప్రసన్న మైండ్ అండ్ పర్సనాలిటీ కౌన్సిలింగ్ సెంటర్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నూకాలమ్మ యాదవ్, వై నాగేశ్వరరావులు మాట్లాడుతూ జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో గత 40ఏళ్ళగా బిసిల హక్కుల కోసం పోరాటం జరుగుతుందన్నారు. ఆర్ కృష్ణయ్య పోరాట ఫలితంగా ప్రభుత్వం నుండి అనేక జీవోలను సాధించుకోగలిగామన్నారు. బిసిలకు చట్టసభలలో 50శాతం రిజర్వేషన్‌లు, మహిళా బిల్లులో బిసి కోటా, కుల గణన, బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, బిసి ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్‌లు వంటి డిమాండ్‌ల సాధనకు సంఘాన్ని మరింతగా బలోపేతం చేసి ముందుకు వెళుతున్నామన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సిఎం చంద్రబాబు నాయకత్వంలో గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని ధన్యవాదాలు తెలిపారు. మూడు ఎమ్మెల్సీలలో ఇద్దరు బిసిలను ఎంపిక చేయడాన్ని స్వాగతిస్తున్నా మన్నారు. స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని హామీ ఇవ్వడం, నామినేటెడ్ పదవుల్లో 50శాతం బిసిలకు అవకాశం కల్పించడం పట్ల ధన్యవాదాలు తెలియజేశారు. బిసిలకు ప్రాధాన్యత ఇవ్వడం, బిసి హాస్టల్స్‌కు సన్నబియ్యం సరఫరా చేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బిసిలు ఇంకా రాజకీయ చైతన్యం పొందాలని ఆ దిశగా వారిని నడిపించడానికి బిసి సంక్షేమ సంఘం పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే విద్యావంతుడు, విశ్రాంత డిఎస్పీ, సైకాలజిస్ట్ నామగిరి బాబ్జిని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు నియామకపత్రాన్ని నామగిరి బాబ్జికి అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించి, ప్రస్తుతం సైకాలిజిస్ట్‌గా సమాజానికి సేవలు అందిస్తున్న నామగిరి బాబ్జి బిసి సంక్షేమ సంఘంలో పనిచేయడానికి ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామ న్నారు. నామగిరి బాబ్జి మాట్లాడుతూ సమాజాన్ని, జీవితాన్ని అధ్యయనం చేసిన తాను బిసి సంక్షేమ సంఘం ద్వారా బిసిల అభ్యున్నతికి పాటుపడాలని నిర్ణయించుకున్నా నన్నారు. ప్రభుత్వాలు కూడా ఎవరు గట్టిగా అడిగితే వారినే పట్టించుకునే పరిస్థితి ఉందని, ప్రభుత్వాలను గట్టిగా అడగడంలో బిసిలు వెనకబడిపోయారన్నారు. జనాభాలో 60శాతం కన్నా ఎక్కువగా బిసిలు ఉన్నా తక్కువగా చూపుతున్నారన్నారు. బిసి జన గణన జరిగితేనే వారు ఎంత శాతం ఉన్నది స్పష్టం అవుతుందన్నారు. బిసిలకు అన్ని రంగాలలో 50శాతం అవకాశాలు దక్కాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నామగిరి బాబ్జిని బిసి సంక్షేమ సంఘం నాయకులు శాలువా, పూలబొకే, పూలదండలతో సత్కరించారు. అలాగే బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గన్నాబత్తుల శ్రీనివాస్‌ను, బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం నగర అధ్యక్షునిగా కాపరపు ధనసాయి కిరణ్, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గండుబోయిన మూర్తిలను నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు లద్దిక మల్లేష్, జిల్లా అధ్యక్షులు పొడుగు శ్రీను, రాష్ట్ర నాయకులు బత్తుల నాగే శ్వరరావు, కెకె సంజీవరావు, లక్కోజు వీరభద్రరావు(లక్కోజి), అనుపోజు వెంకటరమణ, ధమరసింగ్ బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి త్రాగునీరు యూనియన్ సమస్య పరిష్కారం దిశగా కలక్టర్ పి ప్రశాంతి చొరవ

**సమ్మె విరమణ కు అంగీకరించిన ఉద్యోగులు**

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** పురుషోత్తపట్నం శ్రీ సత్యసాయి త్రాగునీరు యూనియన్ ఉద్యోగుల సమస్య పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక నివేదిక సమర్పించడం జరిగిందని, మీ సమస్య పై పూర్తి అవగాహనా ఉందని తప్పనిసరిగా పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈ విషయమై సానుకూలంగా , వ్యక్తీగతంగా స్పందించినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ వర్కర్స్ యూనియన్ పురుషోత్తపట్నం ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కలక్టర్ సమావేశం నిర్వహించారు . అనంతరం సాయంత్రం స్థానిక లాలా చెరువు జిల్లా ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద విలేఖరుల సమావేశంలో పురుషోత్తమ పట్నం శ్రీ సత్యసాయి త్రాగునీరు యూనియన్ ఉద్యోగ సంఘాల నాయకులు సమ్మె విరమణ ప్రకటన చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, మీ సమస్య పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సానుకూలత వ్యక్తం కావడం, ఒక నెల జీత భత్యాల చెల్లింపు కు అవసరమైన రూ.10 లక్షలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా విధానం ఎటువంటి ఆటంకం ప్రజలకి త్రాగునీరు సరఫరా ఇబ్బందులు లేకుండా చూడాలని కలక్టర్ కోరారు. స్థానిక సంస్థలతో విలీనం చేయడం వల్ల నిధుల కేటాయింపు సాధ్యం అవుతుందని తెలిపారు. ఆమేరకు చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రభుత్వము మీ విషయంలో సానుకూలంగా స్పందించిన దృష్ట్యా సమ్మె విరమణ చేయవలసినదిగా కలక్టర్ ప్రశాంతి కోరారు. శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ వర్కర్స్ యూనియన్ పురుషోత్తపట్నం ఉద్యోగులు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వారి సూచనలు మేరకు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా సమస్య పట్ల సానుకూలంగా స్పందించి, బుధవారం అమరావతిలో చర్చ లకి పిలిచిన నేపధ్యంలో బేషరతుగా సమ్మె విరమించడం జరుగుతోందని సంఘ నాయకులు అధ్యక్షులు కట్టమూరి వీరబాబు, జనరల్ సెక్రటరీ ఉందుర్తి ఇస్సాకు తెలియ చేశారు.

## శాస్త్రీయ తేనెటీగల పెంపకం పై రైతుల ఆసక్తి కనబరచాలి

### ఆర్ ఎ ఆర్ ఎస్ ఏ డి ఆర్. డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి



**చింతపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** తేనెటీగల పెంపకంపై రైతులు ఆసక్తి కనబరచాలని, స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏ డి ఆర్ డాక్టర్ ఆళ్ళ అప్పలస్వామి అన్నారు. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఏడు రోజులు పాటు "శాస్త్రీయ తేనెటీగల పెంపకం" పై రైతులకు ఉచిత శిక్షణ కార్యక్రమమును సోమవారం ఆయన ప్రారంభించారు. జాతీయ తేనెటీగల బోర్డు సౌజన్యంతో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన 25 రైతులకు ఈనెల 17 నుండి 24 తేదీ వరకు ఏడు రోజులు పాటు "శాస్త్రీయ తేనెటీగ ల పెంపకం" పై రైతులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తేనె సేకరణ పై మెలకువలు తెలుసుకోవాలని అన్నారు. మానవులకు మేలు చేయు కీటకాలలో అతి ముఖ్యమైనవి తేనెటీగలని, పంటలలో పర పరాగ సంపర్కం జరిగి అధిక దిగుబడులు రావటానికి తేనెటీగలు ఉపయోగపడతాయని అన్నారు. వీటి నుండి తేనె మాత్రమే కాకుండా ఇతర ముఖ్యమైన ఉప ఉత్పత్తులకు కూడా పందు వచ్చినని ఆయన అన్నారు

# జయప్రదం చేయండి చలో విజయవాడ

**అగ్రిగోల్డ్ బాధితుల "కన్నీటి పాదయాత్ర" కు**
**అగ్రిగోల్డ్ బాధితులారా తరలి రండి**
**కేతినేని అగస్టీన్, పుప్పాలసత్యనారాయణ.**



**పెదకాకాని, విశ్వం వాయిస్ న్యూస్:** పెదకాకాని సిపిఐ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ బుధవారం నాడు ఉదయం 10 గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి ధర్నా చౌక్ వరకు అగ్రిగోల్డ్ బాధితుల "కన్నీటి పాదయాత్ర" జరుగుతుందని ఈ పాదయాత్రకు గుంటూరు జిల్లాలోని అగ్రిగోల్డ్ బాధితులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, అగ్రిగోల్డ్ కంపెనీ ఆర్థిక మోసాలకు పాల్పడి పది సంవత్సరాల 9 నెలలు గడిచిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కంపెనీ ఆస్తులను అటాచ్మెంట్ చేసినప్పటికీ బాధితులకు డిపాజిట్లు చెల్లింపులు చేయటంలో తాత్సారం చేసి,విఫలమైందన్నారు, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట తప్పి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను గాలికి వది లేసిందన్నారు. ఆత్మహత్య చేసుకున్న బాధితులకు10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో పువ్వులలో పెట్టి వారి ఇళ్లకు పంపుతామన్న మాటను విస్మరించి, నిలువునా మోసం చేసిందన్నారు, నేడు అధికారం తిరిగి చేపట్టిన కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో బాధితులకు అందరికీ డిపాజిట్లు చెల్లిస్తామని వాగ్దానం చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం సానుకూలంగా ఉన్నప్పటికీ తొమ్మిది నెలలు పాటు కాలయాపన చేయటం అన్యాయమన్నారు. నెల్లూరు ప్రకాశం మరికొన్ని జిల్లాలలో కోట్లాదిగా అగ్రిగోల్డ్ ఆస్తులు కొల్లగొట్ట బడటంతో బాధితులలో మరోసారి తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే ఆలోచనలో ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ,నేటి వరకు నిర్దిష్టమైన చర్యలు ఒక్కటి కూడా చేపట్టకపోవడం అమానుసమన్నారు. ఒక్క రూపాయి కూడా ప్రభుత్వ సొమ్ము ఖర్చు పెట్టాల్సిన పని లేకుండా మా అసోసియేషన్ స్పష్టమైన సూచనలు చేసినప్పటికీ తగు కార్యాచరణ ప్రారంభించకపోవడం అత్యంత విచారకర మన్నారు. అగ్రిగోల్డ్ కంపెనీ మాటలు నమ్మి 8 రాష్ట్రాలలో 32 లక్షల మంది 6380 కోట్లు అగ్రి పరివార్ స్కీముల పేరుతో మరికొన్ని వందల కోట్ల అగ్రిగోల్డ్ కంపెనీ సమీకరించి డిపాజిట్ దారులను మోసం చేసిన విషయం అందరికీ తెలిసినదే అన్నారు డిపాజిట్ దారులకు న్యాయం కొరకు మనం చేస్తున్న పోరాటం నేడు తుది దశకు చేరిందన్నారు. మన కష్టార్జితం మనకు దక్కాలని అందుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేయాలని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొని అగ్రిగోల్డ్ బాధితుల "కన్నీటి పాదయాత్ర" ను జయప్రదం చేయుటకు పెదకాకాని గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచడం జరిగింది. పొన్నూరు నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన అధికార బృందంతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని, అగ్రిగోల్డ్ అంశంపై పాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి, న్యాయపరమైన చిక్కులను సత్వరమే తొలగించాలని,అగ్రిగోల్డ్ ఆస్తుల పరిరక్షణ బాధ్యతను ఆర్డీవో, డిఎస్పీలకు అప్పగించాలని, అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్య కుటుంబ సభ్యుల పేర, వారి బినామీల పేర ఉన్న సకల ఆస్తులను అటాచ్మెంట్ చేసి కోర్టులో కంపెనీ చేస్తున్న మోసపు ఎత్తుగల్లను ప్రభుత్వం సమర్థవంతంగా తిప్పి కొట్టాలని, నివాసాలకు పనికొచ్చే అగ్రిగోల్డ్ ఆస్తులను చిన్నచిన్న ఇల్ల స్థలాలు గాను, వ్యవసాయ భూములుగాను విభజించి, బాధితులకు వారి డిపాజిట్ ల కింద ప్లాట్లు కేటా యించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ కరిముల్లా, పూల రవి తేజ, బొట్టు శ్రీనివాసరావు, అంకమ్మ, కాంతారావు పాల్గొన్నారు.



# క్యూట్ కీర్తి రాయల్ లుక్

బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన తర్వాత కాస్త పద్దతి మార్చుకుందని టాక్ వినిపిస్తుంది. బాలనటిగా పాతిక ఏళ్ల క్రితం ఇండస్ట్రీలో అడుగు పెట్టిన కీర్తి సురేష్ హీరోయిన్‌గా ప్రస్తుతం బిజీగా ఉంది. మలయాళం మూవీ గీతాంజలితో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన కీర్తి సురేష్ తక్కువ సమయంలోనే కోలీవుడ్‌లో పెద్ద హీరోల సినిమాల్లో నటించింది. మలయాళంలో హీరోయిన్‌గా మొదటి సినిమా చేసిన రెండేళ్లకే తమిళ్‌లో హీరోయిన్‌గా నటించే అవకాశం దక్కింది. ఆ తదుపరి సంవత్సరంలోనే తెలుగులో రామ్ కు జోడీగా 'నేను శైలజ' సినిమాలో నటించింది. కెరీర్ ఆరంభం నుంచి మొన్నటి వరకు స్కిన్ షో విషయంలో కీర్తి సురేష్ చాలా దూరం ఉంటూ వచ్చింది. కానీ ఇప్పుడు పరిస్థితి మారినట్లు అనిపిస్తుంది. బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన తర్వాత కాస్త పద్దతి మార్చుకుందని టాక్ వినిపిస్తుంది. టాలీవుడ్‌లో ఈమె మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ వంటి స్టార్ హీరోల సినిమాల్లో నటించింది. కానీ స్కిన్ షో కి ఓకే చెప్పక పోవడంతో పాటు, ఇతర కారణాల వల్ల తెలుగులో ఎక్కువగా ఈమె కనిపించడం లేదు. టాలీవుడ్‌లో ఈమెకు మహానటి సినిమాతో మంచి గుర్తింపు దక్కింది. ఆ సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమా తర్వాత తెలుగులో వరుసగా సినిమాలు చేసిన కీర్తి సురేష్ ఈమధ్య కాలంలో తెలుగులో సినిమాలు చేయడమే బొత్తిగా మానేసింది. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి నటన ప్రతిభ ఉన్న కీర్తి సురేష్ ప్రస్తుతం తమిళ్, హిందీ సినిమా ఇండస్ట్రీలో వరుస ప్రాజెక్టులు చేస్తుంది. ఎన్ని సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నా రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. రెగ్యులర్ ఫోటోల కంటే ఈసారి కీర్తి సురేష్ కాస్త గ్లామర్‌గా కనిపిస్తుందని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ విభిన్నమైన ఔట్ ఫిట్‌లో రాయల్ లుక్ వచ్చింది అని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కీర్తి ఔట్ ఫిట్‌తో పాటు ప్రతి ఒక్కటీ చూపు తిప్పనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కీర్తి సురేష్ అందమైన ఔట్ ఫిట్‌లో మరింత అందంగా కనిపిస్తోంది అంటూ నెటిజన్స్ తెగ కామెంట్ చేస్తూ ఆమె అందంపై ప్రశంసలు కురిపిస్తూ ఉన్నారు. కీర్తి సురేష్ తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా నెటిజన్స్‌కి వినోదాన్ని పంచుతుంది. క్యూట్ కీర్తి సురేష్ మెల్ల మెల్లగా రూటు మార్చుకుంటూ ఉందని కొందరు అంటున్నారు. తెలుగులో కీర్తి సురేష్ చివరగా భోళా శంకర్ సినిమాలో నటించింది. ఆ సినిమాలో హీరోయిన్‌గా కాకుండా ముఖ్య పాత్రలో నటించింది. తెలుగులో హీరోయిన్‌గా కీర్తి సురేష్ చివరగా దసరాలో నటించింది. నానితో పోటీ పడి మరీ ఆ సినిమాలో కీర్తి సురేష్ డీ గ్లామర్ లుక్‌తో అలరించింది. అంతే కాకుండా సీరియస్‌గా నటించి సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మొత్తానికి తెలుగు బాక్సాఫీస్ వద్ద ఈ అమ్మడి సందడి కనిపించడం లేదు.

సినీ వాయిస్ CINEMA



# జారిపోనివ్వకండి

జీవితంపై కృతి ఫిలాసఫీ పవన్ కళ్యాణ్ సరసన తీన్ మార్, సుమంత్ సరసన బోణి చిత్రాల్లో నటించింది కృతి కర్భంద. పవన్ కళ్యాణ్ సరసన తీన్ మార్, సుమంత్ సరసన బోణి చిత్రాల్లో నటించింది కృతి కర్భంద. చివరిగా చరణ్ బ్రూస్ లీ చిత్రంలో సిస్టర్ పాత్రలో నటించింది. కానీ కృతికి హిందీలో అవకాశాలు రావడానికి కలిసొచ్చింది. మల్టీస్టారర్ హౌస్ ఫుల్ 4 -పాగల్ పానీ.. చెహ్రే లాంటి భారీ చిత్రాల్లో నటించింది. తమిళంలో %-%వాన్%-% అనే చిత్రంలోనూ నాయికగా నటించింది. తానిష్ - 14 పేరే లాంటి చిత్రాలలో చివరిగా నటించింది. ఇప్పుడు నటిగా తన కెరీర్ దాదాపు ముగిసింది. %గూశ్రీంశీ =ఘుం% - సమంత కోసమే ఆ మూవీ చేశా మరోవైపు తన ప్రియుడిని పెళ్లాడి హ్యాపీ లైఫ్ లోకి అడుగు పెట్టింది. కృతి కర్బందా సహనటుడు పుల్కిత్ సామ్రాట్ తో డేటింగ్ చేసింది. వీరే కి వెడ్డింగ్- పాగల్‌పంతి -తాయిష్ చిత్రాలలో పుల్కిత్ కృతికి సహనటుడు. ఈ జంట 2019 నుండి రిలేషన్ షిప్ లో ఉన్నారు. తర్వాత పెళ్లి వేడుక నుంచి ఫోటోలు వైరల్ అయ్యాయి. మరోవైపు కృతి రెడ్ హాట్ బికినీలో ఎంతో జోష్ ఫుల్ గా కనిపించిన ఫోటోలు అంతర్జాలంలోకి వచ్చాయి. చేతి వేళ్లలోంచి జారిపోతున్న ఇసుకను చూపిస్తూ ఇలా జారిపోనివ్వకండి అని రాసింది. ఇన్ స్టాలో ఈ ఫోటోషూట్ తో పాటు అందమైన క్యాప్షన్ ఇచ్చింది. సోమవారం మంత్రం జపించి సూర్యుడిని తరించండి.. ఇసుక మీ వేళ్లలోంచి జారిపోనివ్వండి. ఎల్లప్పుడూ మీ గురించి బెస్ట్ విషయాలు తెలిసిన వ్యక్తిని వివాహం చేసుకోండి అని కూడా సందేశం ఇచ్చింది. కృతి కెరీర్ పరంగా చాలా విషయవంతమైన చిత్రాల్లో నటిస్తోంది.



# అందాల సీతాకోక చిలుక

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నా, ఫ్యామిలీతో ఎంత ఎక్కువ సమయం కేటాయిస్తున్నా సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ మ్యాగజైన్‌లపై కవర్ పేజీల కోసం ఫోటో షూట్స్ ఇస్తూనే ఉంటుంది. తాజాగా బజార్ ఇండియా కోసం ఆలియా భట్ సీతాకొక చిలుక రూపంలో కనిపించింది. అందమైన సీతాకొక చిలుక మాదిరిగా ఫోటోలకు ఫోజ్ ఇవ్వడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. బజార్ ఇండియా సోషల్ మీడియా పేజీలో ఈ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వైరల్ అయ్యాయి. ఆలియాను ఆమె అభిమానులతో పాటు ఎక్కువ శాతం మంది బ్రెయిన్ విత్ బ్యూటీ అంటూ ప్రశంసలు కురిపిస్తూ ఉంటారు. అందుకే ఈ అమ్మడి ఫోటోలు సోషల్ మీడియాలో ఎప్పుడు వచ్చినా వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలతో వైరల్ అవుతోంది. విభిన్నమైన లుక్, సింపుల్ హెయిర్ స్టైల్‌తో ఆలియా భట్ మతి పోగొట్టింది. ఆకట్టుకునే అందంతో పాటు, తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో స్టార్‌డం దక్కించుకున్న ప్రతిభ ఈమె సొంతం అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకే ఈమె సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేసిన వెంటనే వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం. బాలీవుడ్ సినిమాల్లోనే కాకుండా సౌత్ సినీ ప్రేక్షకులకు కూడా ఈమె సుపరిచితురాలు అనే విషయం తెల్సిందే. టాలీవుడ్ జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో హీరోయిన్‌గా ఈమె నటించింది. రామ్ చరణ్ కు జోడీగా నటించిన ఆ సినిమా బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఆ సినిమాలో ఆలియా పాత్ర ఇంకాస్త ఎక్కువ ఉంటే బాగుండేది అనేది కొందరి అభిప్రాయం. ఆ సినిమా తర్వాత టాలీవుడ్ నుంచి భారీ పారితోషికంతో పలు ఆఫర్లు వచ్చినా ఆలియా తిరస్కరించిందనే వార్తలు సోషల్ మీడియాతో పాటు, ఇండస్ట్రీ వర్గాల్లోనూ ప్రచారం జరిగాయి.

# ఆర్‌సీ-16లో ధోని..



చరణ్ 'రంగస్థలం' తర్వాత మళ్లీ ఒక మాస్ ఎమోషనల్ కంటెంట్ ఉన్న కథను ఎంచుకోవడం, ఇందులో స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ ఉండడం ఆసక్తిని పెంచుతున్నాయి.

రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఆర్ సీ 16 అనే స్పోర్ట్స్ డ్రామా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రారంభం నుంచి భారీ అంచనాలు నెలకొన్నాయి. చరణ్ 'రంగస్థలం' తర్వాత మళ్లీ ఒక మాస్ ఎమోషనల్ కంటెంట్ ఉన్న కథను ఎంచుకోవడం, ఇందులో స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ ఉండడం ఆసక్తిని పెంచుతున్నాయి. అలాగే జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు దివ్యేందు, శివరాజ్ కుమార్, జగపతిబాబు వంటి స్టార్ క్యాస్ట్ ఉండటం సినిమాను మరో లెవెల్‌కి తీసుకెళ్లేలా ఉంది. ఈ సినిమా ఒక స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ మూవీ కావడంతో ప్రేక్షకులు కూడా మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బుచ్చిబాబు తన మొదటి సినిమా ఉప్పెనతో లవ్, ఎమోషనల్ ఎలిమెంట్స్ కలిగిన కథను చెప్పిన విధానం అందరికీ నచ్చింది. ఇప్పుడు రామ్ చరణ్ కూడా ఆర్ సీ 16 కోసం పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించబోతున్నాడనే టాక్ ఉంది. ఈ చిత్రానికి ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందించడంతో మరో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. తాజాగా ఈ సినిమాలో టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ గెస్ట్ రోల్ చేయనున్నాడనే వార్తలు హల్‌చల్ చేశాయి. కొన్ని కథనాలు ధోనీ, రామ్ చరణ్ కోచ్‌గా కనిపిస్తాడని పేర్కొన్నాయి. నిజానికి ధోనీకి అలాగే రామ్ చరణ్ కు మంచి స్నేహం ఉంది. హైదరాబాద్ కు వస్తే ధోని రామ్ చరణ్ ను కూడా కలుస్తూ ఉంటాడు. వీరిద్దరి మధ్యలో స్పెషల్ బాండింగ్ ఉంది. అయితే ఇప్పుడు ఆర్ సీ 16లో ఒక గెస్ట్ రోల్ చేస్తున్నట్లు టాక్ వచ్చింది. అయితే ఇది ఫేక్ న్యూస్ అని చిత్ర యూనిట్ వర్గాల ద్వారా ఓ క్లారిటీ వచ్చేసింది, సినిమాలో నిజంగా కోచ్ క్యారెక్టర్ ఉన్నప్పటికీ, ఆ పాత్రను ధోనీ పోషించడం లేదు. ధోనీ ఇప్పటివరకు సినిమాల్లో నటించలేదు, అయితే అతను సినిమా నిర్మాణంలో మాత్రం బిజీ అవ్వాలని చూస్తున్నాడు. ఇక సినీ రంగానికి సంబంధించిన పలు కార్యక్రమాలకు వచ్చారు. మరోవైపు ఆర్ సీ 16 షూటింగ్ వేగంగా సాగుతోంది. జన్వరీలో ముంబైలో ప్రారంభమైన షూటింగ్ ప్రస్తుతం ఇతర ప్రాంతాల్లో జరుగుతోంది. బుచ్చిబాబు సహజమైన వాతావరణాన్ని చూపించేందుకు ఎక్కువగా అవుట్‌డోర్ లొకేషన్లను ఎంచుకున్నట్లు సమాచారం. ఇందులో రామ్ చరణ్ పాత్ర చాలా ఎమోషనల్‌గా, పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్‌గా ఉంటుందని టాక్. ఈ సినిమాను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట్ సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కాబోతోంది. ధోనీ వార్తలు నిజం కాకపోయినా, సినిమా మీద అంచనాలు మాత్రం రోజురోజుకూ పెరుగుతున్నాయి.

## బికినీలో దేవియాని శర్మ.. జలకన్య లాంటి అందం



# బాలీవుడ్‌కి రాయలసీమ వెళ్లాల్సిందే!




టాలీవుడ్ కంటెంట్ బాలీవుడ్ లో ఏ రేంజ్ లో సక్సెస్ అవుతుందో చెప్పాల్సిన పనిలేదు. హిందీ మార్కెట్ లో తెలుగు సినిమాలో భారీ వసూళ్లు సాధిస్తున్నాయి. పుష్ప-2 దంగల్ వసూళ్లకు సమీపంలోకి వెళ్లిందంటే? తెలుగు కంటెంట్ కి అక్కడ ఆడియన్స్ ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నది అద్దం పడుతుంది. దీంతో తెలుగు డైరెక్టర్లతో పనిచేయాడానికి బాలీవుడ్ హీరోలు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికే సన్ని డియోల్ హీరోగా గోపీచంద్ మలినేని తనదైన మాస్ యాక్షన్ చిత్రం జాట్ ని తెరకెక్కిస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా యశ్ రాజ్ ఫిలింస్ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. ఈ సినిమా భారీ విజయం సాధిస్తుందని మంచి అంచనాలున్నాయి. ఇలాంటి మాస్ కంటెంట్ బాలీవుడ్ కి కొత్త కావ దంతోనే ఈ రేంజ్ లో అంచనాలు ఏర్పడుతున్నాయి. అంతకు ముందు బన్నీ నటించిన సరైనోడు యూట్యూబ్ లో ట్రెండింగ్ లో నిలిచిందంటే? కారణం అందులో మాస్ అప్పీరియన్స్ ప్రధాన కారణంగా నిలిచింది. ఇవన్నీ చూస్తుంటే బాలీవుడ్ కి టాలీవుడ్ నుంచి వెళ్లాల్సిన అసలైన కంటెంట్ మిగిలిపోయిందనిపిస్తుంది. అదే రాయలసీమ ఫ్యాక్షన్ కథలు. సీమ బ్యాక్ డ్రాప్ సినిమాలు తెలుగులో ఎంత పెద్ద విజయం సాధించాయో తెలిసిందే. వాటిలో నటసింహ బాలకృష్ణ అంటే అప్పట్లో బ్రాండ్. బాలయ్య ని చూసే చిరంజీవి ఇంద్ర సినిమా కూడా చేసారు. సమరసింహారెడ్డి, ఇంద్ర, చెన్న కేశవరెడ్డి, నరసింహనాయుడు, సీమసింహం లాంటి సినిమాలు హిందీకి వెళ్లాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఇలాంటి సినిమాలు బాలీవుడ్ మేకర్స్ ఎవరూ ఇంత వరకూ ట్రై చేయలేదు. ఇవే సినిమాల్ని అక్కడ మాస్ ఫాలోయింగ్ ఉన్న హీరోలతో రీమేక్ చేస్తే బాక్సాఫీస్ వసూళ్లతో షేక్ అవ్వడం ఖాయం. ఇలాంటి కంటెంట్ అక్కడ ఆడియన్స్ కి కొత్త ఎక్స్ పీరియన్స్ ని అందిస్తుంది.

## అందంతో టెంపరేచర్ పెంచేస్తోన్న గాయత్రి



VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com